ప్రజాశక్తి

బుధవారం 11 జూన్ 2025 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

అనుమతుల్లేకుండానే పులి వాగు పూడికతీత

● టిడిపి నేత నిర్వాకం

ప్రజాశక్తి - జి. కొండూరు : ఎన్‌టిఆర్ జిల్లా జి.కొండూరు మండలం గంగినేని గ్రామంలో గ్రామ అభివద్ధి పనుల్లో ఓ టిడిపి నేత అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారు. గతేడాది పులి వాగు ఉధతికి గ్రామంలో పలు ప్రాంతాలు నీట మునిగాయి. ఇళ్లలో వరద నీరు ప్రవహించింది. అయితే ఈ ఏడాది కూడా అటువంటి పరిస్థితే ఎదరయ్యే అవకాశం ఉందన్న పేరుతో గ్రామ సర్పంచ్, ఎంపిటిసి పులి వాగు సుమారు రూ.5 లక్షల విలువచేసే పూడికతీత పనులు చేసేందుకు అనుమతి ఇవ్వాలని స్థానిక అధికారులకు అర్జీ పెట్టారు. ఈ క్రమంలో గ్రామానికి చెందిన ఓ టిడిపి నేత ఆ పనులు తానే చేస్తానంటూ ఎటువంటి అనుమతులు రాకుండానే పనులు ప్రారంభించారు. మరోవైపు అదే గ్రామానికి

పొక్లయినర్‌తో పులివాగు పూడికతీత పనులు చేస్తున్న దృశ్యం

పొక్లయినర్‌తో తవ్వకం పనులు ప్రారంభ దృశ్యం

చెందిన సర్పంచ్ పిల్లి రామారావు, ఎంపిటిసి సభ్యుడు ప్రసాద్ అనుమతులు కోసం అర్జీ దాఖలు చేసింది తామేనని, గ్రామ సర్పంచ్‌గా పనులు చేపట్టాల్సిన బాధ్యత తమపై ఉందని రామారావు అంటున్నారు. కేవలం ఒక పార్టీకి నాయకుడిగా ఉన్న ఓ వ్యక్తికి గ్రామాభివద్ధి పనులు చేసే అర్హత ఎక్కడి నుంచి వచ్చిందని సర్పంచ్ ప్రశ్నిస్తున్నారు. అనుమతులు లేకుండా చేస్తున్న మట్టి తవ్వకం పనులతో తమకు సంబంధంలేదని అంటున్నారు. తనకు ఎంఎల్‌ఎ అండ ఉందని, ఆయనే తనను ఆ పనులు చేసుకోవాలని చెప్పారని, తానే మట్టి తవ్వకం పనులు చేస్తామని ఆ టిడిపి నేత చెబుతున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో అధికారులు వారించినా సోమవారం నుండే ఆ పార్టీ నేత పనులు ప్రారంభించారని తెలిసింది. దీనిపై గ్రామంలో సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

ఎటువంటి అనుమతులు ఇవ్వలేదు
ఎంపిడిఒ రామకృష్ణ నాయక్

పులి వాగు పనుల విషయంపై స్థానిక ఎంపిడిఒను వివరణ కోరగా కేవలం అనుమతికి అర్జీలు మాత్రమే వచ్చాయని చెప్పారు. తాము ఇంకా ఎవరికీ అనుమతులు ఇవ్వలేదన్నారు.

అన్నదాత సుఖీభవ ఎప్పుడు?

పెట్టుబడి సాయం కోసం రైతులు ఎదురుచూపు

ప్రజాశక్తి - గన్నవరం : పెట్టుబడి సాయం కోసం అన్నదాతలు ఎదురుచూస్తున్నారు. రైతు భరోసా అందక ఇబ్బంది పడుతున్నారు. భూమినే నమ్ముకున్న రైతన్నలకు కష్టాలు తప్పడం లేదు. టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సంవత్సరానికి రూ.20 వేల వరకు పంటల సాగుకు పెట్టుబడిసాయం కింద అందిస్తామని చెప్పింది. అయితే ఏడాదైనా రైతులను పట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. పెట్టుబడి సాయాన్ని ముందుగానే అందిస్తే రైతులు వ్యవసాయ పనులు ప్రారంభించేందుకు అవకాశం ఉంటుంది. రుతుపవనాలు వస్తున్నాయి. రైతులు పొలాల్లో ఖరీఫ్ సీజన్ దుక్కులు దున్నుతూ సాగుకు సిద్ధమవుతున్నారు. అయినా ఇంతవరకు కూటమి ప్రభుత్వం పెట్టుబడి సాయాన్ని అందించ లేదు. రైతు భరోసా పథకాన్ని అన్నదాత సుఖీభవగా పేరు మార్పు చేసిందే తప్ప మార్గదర్శకాలు విడుదల చేయలేదని చెబుతున్నారు. గన్నవరం మండలంలో ఏటా 17,500 ఎకరాల్లో వరి సాగు చేస్తారు. 8 వేల ఎకరాల్లో వాణిజ్య పంటలు వేస్తారు. గతంలో 12,400 మంది రైతులకు పెట్టుబడి సాయం అందింది. ఇలా గడిచిన ఐదేళ్ల పాటు రైతులకు పెట్టుబడి సాయం అందింది. అయితే కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీ ఎప్పుడిస్తారో తెలియడం లేదంటున్నారు. గతంలో వ్యవసాయ పనులు ప్రారంభించడానికి ముందే మేలోనే రైతు భరోసా నగదును బ్యాంక్ ఖాతాలో జమచేసేవారని రైతులు తెలిపారు. ప్రస్తుతం ఎప్పుడు ఇస్తారో తెలియడం లేదని అంటున్నారు. ఎవరిని అడిగినా ఇంకా పైనుంచి ఆదేశాలు రాలేదని చెబుతున్నారు. ప్రభుత్వం అన్నదాత సుఖీభవను తమ ఖాతాల్లో వేస్తే వ్యవసాయ పనులు చేపడతామని అంటున్నారు. కానీ ఈ సాయం ఆలస్యం అవుతుండడంతో కౌలు రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. పెట్టుబడి సొమ్ము చేతిలో లేక అప్పుల కోసం తిరుగుతున్నారు. బ్యాంకర్లు కూడా సకాలంలో అప్పులు ఇవ్వడానికి ముందుకు రావడం లేదు.

అన్నదాత సుఖీభవ వెంటనే చెల్లించాలి
ఎస్. సాంబశివరావు, రైతు

ప్రభుత్వం రైతులకు వెంటనే అన్నదాత సుఖీభవ కింద రూ.20 వేలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలి. నగదును రైతుల ఖాతాల్లో వేయకుంటే వ్యవసాయం చేయడం కష్టమవుతుంది. గతంలో చేసిన అప్పులకు వడ్డీలు పెరుగుతున్నాయి. ఎలాగోలా అప్పులు తీర్చిన వారికి కొత్తగా ఇస్తున్నారు. చెల్లించని వారికి అప్పులు ఇవ్వడం లేదు. ప్రభుత్వం వెంటనే పెట్టుబడి సాయం అందించాలి.

హామీలను తక్షణమే అమలు చేయాలి
బొడ్డు బాలశౌరి, రైతు, ముస్తాబాద్

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలి. పేద, మధ్యతరగతి రైతులు కూటమి ప్రభుత్వం చెప్పిన మాటలు నమ్మి ఓట్లు వేసి గెలిపించారు. నమ్మి ఓట్లు వేసిన రైతులను ఇబ్బందులకు గురి చేయకూడదు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు ఇస్తానని చెప్పిన రూ.20 వేలు అందజేయాలి. సాయం కోసం వెయ్యి కళ్లతో రైతులు ఎదురు చూస్తున్నారు.

మీడియాతో మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ, అమరావతి బోటింగ్ క్లబ్ సీఈవో డాక్టర్ తరుణ్ కాకాని, జిల్లా ఆయుష్ అధికారి డాక్టర్ రామత్లేహి, డీపీఆర్‌వో ఎస్‌వీ మోహనరావు

నేడు వాటర్ క్రాఫ్ట్‌పై ఫ్లోటింగ్ యోగా

● కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ

ప్రజాశక్తి - విజయవాడ : రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న యోగాంధ్ర-2025లో భాగంగా బుధవారం బెరం పార్కు వద్ద కృష్ణమ్మ ఒడిలో ఉషోదయ వేళ యోగా ఆన్ వాటర్ క్రాఫ్ట్ - ఫ్లోటింగ్ యోగా ఈవెంట్‌ను నిర్వహించనున్నట్లు ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. ఫ్లోటింగ్ యోగాలో ప్రపంచ రికార్డును కైవసం చేసుకునేందుకు చేస్తున్న ఏర్పాట్లపై కలెక్టర్ లక్ష్మీశ మంగళవారం కలెక్టరేట్ శ్రీ ఏవీఎస్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. పడవలపై యోగా మెగా ఈవెంట్‌కు ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. పంట్లు, బోట్లు, స్పీడ్ బోట్లు, కయాక్స్ బోట్లు, శాండ్ బోట్లు, జెట్ స్కీ, లైఫ్ బోట్లు వంటి 200 వాటర్ క్రాఫ్ట్స్‌పై వెయ్యిమందితో కామన్ యోగా ప్రోటోకాల్‌తో యోగాసనాలు వేయనున్నట్లు వివరించారు. వరల్డ్ రికార్డ్స్ యూనియన్ కార్యక్రమాన్ని పరిశీలించి, ప్రపంచ రికార్డుగా నమోదుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రజలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గజ ఈతగాళ్లు, లైఫ్ జాకెట్లు, సుశిక్షితులైన బోట్ ఆపరేటర్లను సిద్ధం చేసినట్లు తెలిపారు. బోట్లకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు కూడా ఇస్తామన్నారు. ఇప్పటికే గాంధీ హిల్, పవిత్ర సంగమం, హరిత బెరం పార్కులో నిర్వహించామని, త్వరలో కొండపల్లి ఖిల్లాపైనా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఈ సమావేశంలో అమరావతి బోటింగ్ క్లబ్ సీఈవో డాక్టర్ తరుణ్ కాకాని, జిల్లా ఆయుష్ అధికారి డాక్టర్ రామత్లేహి, డీపీఆర్‌వో ఎస్‌వీ మోహనరావు పాల్గొన్నారు.

సత్కరిస్తున్న శాప్ చైర్మన్ రవినాయుడు

బీచ్ ఫెస్టివల్‌లో క్రీడలకు విశేష ఆదరణ

శాప్ చైర్మన్ రవినాయుడు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ఈనెల 5,6,7,8 తేదీల్లో మచిలీపట్నం మంగినపూడి మసులా బీచ్ ఫెస్టివల్‌లో నిర్వహించిన జాతీయ జల క్రీడలకు విశేష ఆదరణ లభించిందని శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. కనీవినీఎరుగని రీతిలో 15 లక్షల మంది పర్యాటకులు, వీక్షకులు హాజరవడం సంతోషదాయకమన్నారు. విజయవాడలోని శాప్ ప్రధాన కార్యాలయ కాన్ఫరెన్స్ హాలులో మసులా బీచ్ ఫెస్టివల్ క్రీడాపోటీల విజేతలు, నిర్వాహకులను ప్రశంసిస్తూ ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన పాల్గొన్నారు. శాప్ చైర్మన్‌తోపాటు శాప్ ఎండీ పీఎస్.గిరీషా పోటీల్లో గెలుపొందిన ఏపీ క్రీడాకారులకు, క్రీడలు నిర్వహించిన శాప్ అధికారులను, సిబ్బందిని, అసోసియేషన్ల నిర్వాహకులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో శాప్ ఏఓ ఆర్.వెంకటరమణ నాయక్, టీఎస్‌ఓ ఎస్వీ రమణ పాల్గొన్నారు.

అంతిమ యాత్ర

జననం 28-10-1979

మరణం 09-06-2025

కీ॥శే॥ రామిశెట్టి రమేష్ కుమార్ గారు

ది.09-06-2025 సోమవారం ఉదయం స్వర్గస్తులైనారు అని తెలియజేయుటకు చింతిస్తున్నాము. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...

దహన క్రియలు

ది.11-6-2025 బుధవారం ఉ॥ 10.00 గం॥లకు విజయవాడ, కృష్ణలంక, పండిట్ నెహ్రూ బస్టాండ్ ఎదురుగా స్వర్గపురి నందు దహన క్రియలు జరుపబడును.

తల్లి - తండ్రి
కనకదుర్గ - రామిశెట్టి నరసింహారావు

భార్య	సాయి ప్రత్యూష
కుమార్తెలు	తన్మయి - హృతిక
అన్నయ్య	విజయ్
వదిన	నీలిమ
అక్క	అరుణ
బావ	ధీరజ్
చెల్లి	నీలిమ
బావ	కళ్యాణ్

విఎంసి కమిషనర్ ధ్యానచంద్రకు వినతిపత్రం ఇస్తున్న కాశీనాథ్, జ్యోతిబసు

విఎంసి కమిషనర్‌కు సమ్మె నోటీసు అందజేత

సమస్యల పరిష్కారానికి మున్సిపల్ కార్పొరేషన్ వర్కర్స్ యూనియన్ నేతల డిమాండ్

ప్రజాశక్తి - విజయవాడ : నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్రకు మునిసిపల్ కార్పొరేషన్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నేతలు సమ్మె నోటీసు అందజేశారు. ఈమేరకు యూనియన్ నగర గౌరవాధ్యక్షులు దోనేపూడి కాశీనాథ్ నేతృత్వంలో నాయకులు కమిషనర్‌ను కలిసి సమ్మె నోటీసు ఇచ్చారు. ఈసందర్భంగా కాశీనాథ్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల వేతనాలు పెంపు, ఇతర సమస్యల పరిష్కారానికి యూనియన్ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా ఈనెల 20 తర్వాత ఏ రోజు నుండైనా కార్మికులు సమ్మెకు వెళతారన్నారు. నగరపాలక సంస్థ ఇంజినీరింగ్ విభాగంలోని వాటర్ వర్క్స్, వెహికల్ డిపో, మెకానిక్‌లు, స్ట్రీట్ లైటింగ్, టౌన్‌ప్లానింగ్ తదితర వివిధ సెక్షన్లలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికుల వేతనాల పెంచాలన్నారు. 2012 జనవరిలో అప్పటి ప్రభుత్వం మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులకు విడుదల చేసిన జీఓ ఎంఎస్ నెంబర్ 11 నిర్ణయించిన కేటగిరీల ప్రకారం, అలాగే గత ఏడాది మార్చిలో విడుదల చేసిన జీఓ ఎంఎస్ నెంబర్ 36 ప్రకారం రూ.21 వేల నుంచి రూ.24,500 వరకు వేతనాలు పెంచి చెల్లించాల్సి ఉందన్నారు. అదేవిధంగా 2013లో విడుదలైన జిఓఆర్‌టి నెంబర్ 1615లో పేర్కొన్న విధంగా మున్సిపల్ ఇంజినీరింగ్, పారిశుధ్య కార్మికులకు పిఆర్‌సి జీతాలు, కరువు భత్యం, ఐఆర్, ఇంజినీరింగ్ కార్మికులకు టెక్నికల్, నాన్ టెక్నికల్ జీతాలు అమలు చేయాలన్నారు. 2018లో అప్పటి టిడిపి ప్రభుత్వ హయాంలో ఇచ్చిన రాతపూర్వక ఒప్పందం ప్రకారం 2019 జనవరి నుంచి అమలు చేస్తామన్న సమాన పనికి సమాన వేతనం ఒప్పందాన్ని అమలు చేయాలని కోరారు. 17 రోజుల సమ్మె కాలపు ఒప్పందాలైన రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఎక్స్‌గ్రేషియా పెంపు, దహన సంస్కారాలకు రూ.20 వేలు, సంక్షేమ పథకాల అమలుకు జీఓలు జారీ చేయడంతోపాటు రిటైర్మెంట్ అయిన, చనిపోయినా, అనారోగ్యం పాలయిన వారి స్థానంలో వారి పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రాట్యూటీ చెల్లించాలని, ఆప్కాస్ రద్దు చేస్తే కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని కోరారు. ఉద్యోగ విరమణ వయస్సు 62 ఏళ్లకు పెంచాలన్నారు. చట్టబద్ధమైన సెలవులు అమలు చేయాలని, కిట్లు, భద్రతా సదుపాయాలు సకాలంలో అందించాలని కోరారు. ఇంజినీరింగ్ కార్మికుల జీతాలు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నగర అధ్యక్షులు ఎస్ జ్యోతిబాస్, నాయకులు ఎం దుర్గారావు, సైదులు, నారాయణ, చిన్న, వెంకటరావు, ఎర్రసైటి దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : బెరం పార్కు వద్ద నిర్వహించనున్న యోగా ఆన్ వాటర్ క్రాఫ్ట్ - ఫ్లోటింగ్ యోగా ఏర్పాట్లను కలెక్టర్ లక్ష్మీశ మంగళవారం పరిశీలించారు. ఈకార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ, విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, అమరావతి బోటింగ్ క్లబ్ సీఈవో తరుణ్ కాకాణి, ఆయుష్ అధికారులు డా. రామత్లేహి, డా. వి.రాణి, డా. రత్నప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు.

నేడు కౌలు రైతుల సమస్యలపై చలో కమిషనరేట్

ఎపి కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హరిబాబు

మీడియాతో మాట్లాడుతున్న ఎం హరిబాబు

ప్రజాశక్తి తాడేపల్లి రూరల్

రాష్ట్ర వ్యాప్తంగా కౌలు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని బుధవారం మంగళగిరిలోని వ్యవసాయశాఖ కమిషనరేట్ కార్యాలయం వద్ద బుధవారం జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఎపి కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాగంటి హరిబాబు కోరారు. ఎంటిఎంసి పరిధిలోని వడ్డేశ్వరం జాతీయ రహదారి వద్ద ఉన్న కేబి భవన్‌లో మంగళవారం కౌలు, రైతు సంఘాల నాయకులు విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతు తాము అధికారంలోకి వస్తే, అన్నదాత సుఖీభవ పథకం క్రింద రూ.20 వేలు ప్రతి రైతు ఖాతాలో వేస్తామని టిడిపి కూటమి ప్రభుత్వం చెప్పిందన్నారు. అధికారం చేపట్టి సంవత్సరం దాటుతున్న ఏ ఒక్క రైతు ఖాతాలో రూ.20 వేలు జమ కాలేదన్నారు. ఈ మొత్తాన్ని కౌలు రైతులకూ ఇవ్వాలన్నారు. కౌలు రైతులను గుర్తించి, భూ యజమానితో సంబంధం లేకుండా కౌలు రైతు గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భూమి స్వభావంతో సంబంధం లేకుండా అన్ని పంటలను ఈ-క్రాప్ చేయాలన్నారు. ఏపీ రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకరరావు మాట్లాడుతూ కృష్ణా నది పరివాహక ప్రాంతంలో లంక భూములు సేద్యం చేస్తున్న రైతులకు వెంటనే పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ కౌలు రైతు సంఘం తాడేపల్లి మండల కార్యదర్శి పల్లె కృష్ణ పాల్గొన్నారు.

విఎంసి సర్వసభ్య సమావేశం ప్రతిపాదనలపై సమీక్ష

ప్రజాశక్తి - విజయవాడ : నగర పాలక సంస్థ సర్వసభ్య సమావేశం ప్రతిపాదనలపై కమిషనర్ హెచ్‌ఎం ధ్యానచంద్ర వివిధ శాఖల అధిపతులతో మంగళవారం సమీక్ష నిర్వహించారు. తర్వలో జరిగే సాధారణ సర్వ సభ్య సమావేశం అజెండా విషయాలపై శాఖాధిపతులతో కమిషనర్ ధ్యానచంద్ర విఎంసి ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్‌లో చర్చించారు.

నిత్య యోగాతో జీవితంలో ఉత్సాహం : కలెక్టర్ లక్ష్మీశ

ప్రజాశక్తి - విజయవాడ : నిత్య యోగాతో జీవితంలో నూతన ఉత్తేజం వెల్లివిరుస్తుందనిజిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. మంగళవారం బీఆర్‌టీఎస్ యోగా స్ట్రీట్‌లో జరిగిన థీమ్ యోగాలో ఉపాధి హామీ శ్రామికులు, విశ్రాంత పోలీసు అధికారులతో కలిసి కలెక్టర్ యోగాసనాలు వేశారు. డ్వామా పీడీ ఎ.రాము, రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్స్ అధ్యక్షులు ఏఎస్‌ఎన్ రెడ్డి కార్యదర్శి డా. పి.హరికష్ణ, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని పాల్గొన్నారు.

పొలం లింకు డాక్యుమెంట్స్ పోయినవి

ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణం మిట్టగూడెం నకు చెందిన గుంజ కమలమ్మ భర్త రంగయ్యకు సంబంధించిన ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం గండ్రాయి రెవిన్యూపరిధిలోని సర్వేనెంబర్ 74లో 1.75 ఎకరములకు సంబంధించిన లింకు డాక్యుమెంట్లు ఈ నెల 9వ తేదీ నందిగామ నుండి జగ్గయ్యపేట బైక్ పై వస్తుండగా లింకుడాక్యుమెంట్లు నెంబర్ 4880/ 2007 గల సంచి మార్గమధ్యలో పోయింది. డాక్యుమెంట్లు దొరికిన వారు ఈ కింది అడ్రస్ కు తెలియజేయగలరు.

ఇట్లు
గుంజ కమలమ్మ భర్త రంగయ్య
మిట్టగూడెం, జగ్గయ్యపేట
ఎన్టీఆర్ జిల్లా 521175.
సెల్ నెం.9010856854.

దస్తావేజులు పోయినది

నా క్లయింట్ ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ, మధురనగర్, నేతాజి రోడ్డు , డోర్ 21-30-90ఎ, ఆల శ్రీనివాసులు గారి భార్య జయలక్ష్మి గారి సంజాయిషీతో యావన్మందికి తెలియు జేయునది ఏమనగా.

ది.02-06-2025 న నా క్లయింటు తను నాగార్జున నగర్ లోని జిరాక్సు కు కొరకు వెళ్ళగా రెండు ఒరిజినల్ దస్తావేజుల గల పాలిథిన్ కవరు పోయినవి. దస్తావేజు నెంబర్లు 2083/2021 మరియు 3043/2021లు గుణదల సబ్ రిజిష్టారు వారి ఆఫీసు నందు రిజిష్టరు కాబడిన గుణదల, అవుటర్ రింగు రోడ్డు దగ్గర లోని స్థలం 147 చ.గ లు మరియు 147 చ.గలు రెండు దస్తావేజులు మొత్తం వెరశి 294 చ.గ. ల స్థలం, రీ స్వరే నెం: 5/3, ప్రస్తుత అసెస్‌మెంట్ నెం: 1073249147, డోర్ నెం : 49-12-10ఎ, గల ఒరిజినల్ దస్తావేజు లు దారిలో జారీ పోయినట్లు గమనించి, మరల వెనుక కు వెళ్ళి విచారించగా దొరకలేదు. సదరు దస్తావేజులు ఎవరికైన దొరికినచో పై తెలిపిన అడ్రసుకు గాని, దిగువ నా అడ్రసు కు తెలియజేయగలరు

ఇట్లు :-
M.D.Prabhakar
Advocate, Machavarm,
Vijayawada - 4,
Cell:92464 15959

శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానము

పెనుగంచిప్రోలు, యస్.టి.ఆర్ జిల్లా

షార్ట్ టెండర్ - కం- బహిరంగ వేలము ప్రకటన

Computer No.76867/2024 Dt. 10.06.2025.

వ.నెం.	వివరము
1	పెనుగంచిప్రోలు సర్వే నెం. 50,51లో య. 18.00 య. 6.00ల చొప్పున 3 బిట్లు కౌలు నిమిత్తం 2025 - 2026 సంవత్సరమునకు (బిట్ ఒకటికి) రూ.10,000/- చొప్పున ధరావత్తు. (6వ పర్యాయము) బహిరంగ వేలము తేది.17.06.2025
2	ది.01.07.2025 నుండి ది.31.03.2026 వరకు (9 నెలలు) మున్నేరు ఆవల దేవస్థానము కళ్యాణ మండపము ప్రాంగణములో గల 2 షెడ్లు, 4 ఏ.సి గదులు నిర్వహించుకొను లైసెన్సు హక్కునకు **డిపాజిట్ రూ.3 లక్షలు** (3వ పర్యాయము) **బహిరంగ వేలము తేది.17.06.2025**

మిగిలిన వివరములు దేవస్థాన కార్యాలయ పనివేళలలో సంప్రదించగలరు.

శ్రీ అమ్మవారి సేవలో

శ్రీ జంగాల శ్రీనివాసరావు,
ఛైర్మన్ మరియు దర్మకర్తల మండలి సభ్యులు

బిహెచ్.వి..యస్.యన్.కిషోర్‌కుమార్
డిప్యూటీ కమీషనర్ మరియు కార్యనిర్వహణాధికారి

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS, ELURU, ELURU DISTRICT

A.A.C.F.No.31/2025

Between:

VIJEETA CHITS (ELURU) PVT. LTD.,
Represented by its Foreman,
NARINI GANGADHARA RAO, Eluru.
...Disputant

AND

BUDIGI SRIKANTH
& Others **...Opponents**

Notice to Opponents 2 & 4

Kokkiligadda Surya Chandra Rao,
S/o. Ramudu, W/as Govt Servent,
R/o. D.No. 3-124, Venkata Narayana Puram,
Near Rice Mill, Bantumilli, Bantumilli
Mandal, Krishna District - 521324
(Opponent No.2)

Budigi Prathyusha,
W/o. B. Srikanth, R/o. D.No. 27/27,
Muthyala Cheruvu, Kondapali
NTR District -521228 **(Opponent No.4)**

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Registrar of Chits ordered notice to all of you and posted the case to **24-06-2025** for your appearance. So all of you are hereby requested to appear before the office of Honourable Deputy Registrar of Chits, District Registrar Office, Eluru, **on 24-06-2025 at 10-30 A.M.** in person or through your Advocate, failing which the matter will be decided in your absence.

(By order of the Honourable Deputy Registrar of Chits at Eluru)

Hearing Date: 24-06-2025

N.V. SATYANARAYANA,
Eluru Advocate
Date: 05-06-2025 Eluru

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS, ELURU, ELURU DISTRICT

A.A.C.F.No.27/2025

Between:

VIJEETA CHITS (ELURU) PVT. LTD.,
Represented by its Foreman,
NARINI GANGADHARA RAO, Eluru.
...Disputant

AND

UPPELLI KISHORE BABU
& Others **...Opponents**

Notice to Opponents 2 , 3 & 4

Shaik Abdul Khadar,
S/o. Silaaru Shareff,
W/as School Assisrent, R/o. D.No. 4-44,
Bhimavaram Post, Vatsavai Mandal,
NTR District **(Opponent No.2)**

Dirisim Seethaiah,
S/o. Pushpanandam, R/o. D.No. 2-107,
Komaravolu, Pamarru Mandal,
Krishna District **(Opponent No.3)**

Ramisetti Jojeswara Rao,
S/o. Pitchaiah, W/as School Assisrent,
R/o. D.No. 19-26/1, Gandhi Centre,
Nandigama, NTR District
(Opponent No.4)

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Registrar of Chits ordered notice to all of you and posted the case to **24-06-2025** for your appearance. So all of you are hereby requested to appear before the office of Honourable Deputy Registrar of Chits, District Registrar Office, Eluru, **on 24-06-2025 at 10-30 A.M.** in person or through your Advocate, failing which the matter will be decided in your absence.

(By order of the Honourable Deputy Registrar of Chits at Eluru)

Hearing Date: 24-06-2025

N.V. SATYANARAYANA,
Eluru Advocate
Date: 05-06-2025 Eluru

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS, ELURU, ELURU DISTRICT

A.A.C.F.No.53/2024

Between:

VIJEETA CHITS (ELURU) PVT. LTD.,
Represented by its Foreman,
NARINI GANGADHARA RAO, Eluru.
...Disputant

AND

KOTA YESUPADAM
& Others **...Opponents**

Notice to Opponents 2

Kanajam Sandhya
W/o. K. Yesupadam,
R/o. D.No. 12-122, Tailors Street,
Gudiwada, Krishna District - 521321
(Opponent No.2)

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Registrar of Chits ordered notice to all of you and posted the case to **24-06-2025** for your appearance. So all of you are hereby requested to appear before the office of Honourable Deputy Registrar of Chits, District Registrar Office, Eluru, **on 24-06-2025 at 10-30 A.M.** in person or through your Advocate, failing which the matter will be decided in your absence.

(By order of the Honourable Deputy Registrar of Chits at Eluru)

Hearing Date: 24-06-2025

N.V. SATYANARAYANA,
Eluru Advocate
Date: 05-06-2025 Eluru

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS, ELURU, ELURU DISTRICT

A.A.C.F.No.01/2025

Between:

VIJEETA CHITS (ELURU) PVT. LTD.,
Represented by its Foreman,
NARINI GANGADHARA RAO, Eluru.
...Disputant

AND

KARNAM ASHOK KUMAR
& Others **...Opponents**

Notice to Opponents 2

Gummadi Murali Krishna
S/o. G. Rama Krishna, W/as Constable,
R/o. D.No. 61-3-6B, Balaji Nagar,
New Anjaneya Swami Temple Road,
Vijayawada Urban, NTR District - 520013
(Opponent No.2)

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Registrar of Chits ordered notice to all of you and posted the case to **24-06-2025** for your appearance. So all of you are hereby requested to appear before the office of Honourable Deputy Registrar of Chits, District Registrar Office, Eluru, **on 24-06-2025 at 10-30 A.M.** in person or through your Advocate, failing which the matter will be decided in your absence.

(By order of the Honourable Deputy Registrar of Chits at Eluru)

Hearing Date: 24-06-2025

N.V. SATYANARAYANA,
Eluru Advocate
Date: 05-06-2025 Eluru

వివరాలు సేకరిస్తున్న పోలీసులు

వేధిస్తున్న భర్త హత్య

ప్రజాశక్తి-తోట్లవల్లూరు

కొడుకుతో కలిసి భర్తను భార్య చంపిన ఘటన తోట్లవల్లూరు మండలంలోని చాగంటిపాడు గ్రామ దళితవాడలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... చాగంటిపాడు గ్రామానికి చెందిన నిమ్మకూరి ఆనందరావు (43) వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవిస్తున్నాడు. తన భార్య సుపాద స్థానిక అంగన్వాడీ కేంద్రంలో ఆయాగా పనిచేస్తుంది. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. పెద్ద కుమారుడు వాసంత్ విజయవాడలోని ఓ ప్రైవేటు వస్త్ర దుకాణంలో పనిచేస్తున్నాడు. రెండో కుమారుడు డిగ్రీ చదువుతున్నాడు. కుమారులు ఇద్దరూ విజయవాడలోనే ఉంటున్నారు. మద్యానికి అలవాటు పడి ఆనందరావు తరచు భార్య సుపాదతో గొడవ పడుతూ ఉండేవాడు. అనుమానంతో హింసిస్తూ ఉండేవాడు. ఈ క్రమంలో ఆనందరావు సోమవారం మధ్యాహ్నం మద్యం తాగి అంగన్వాడీ కేంద్రంలో డ్యూటీలో ఉన్న తన భార్యని అసభ్య పదజాలంతో దూషించాడు. డ్యూటీ అయిపోయి ఇంటికి వెళ్లిన తర్వాత కూడా మద్యం మత్తులో హింసించాడు. విజయవాడలో ఉన్న తన కొడుకులకు ఫోన్ చేసి తండ్రి హింసిస్తున్నాడని, తనకు చనిపోవాలని ఉందని తెలిపింది. దీంతో కొడుకులిద్దరూ సోమవారం రాత్రి విజయవాడ నుండి చాగంటిపాడు వచ్చారు. అప్పటికే ఇంట్లో నిద్రపోతున్న తమ తండ్రిని లేపి వాగ్వాదానికి దిగారు. ఆనందరావు ఇనుపరాడ్తో పెద్ద కొడుకు చేతిపై కొట్టడంతో గాయమైంది. దీంతో కోపంతో పాత దర్వాజా చెక్కతో తండ్రి తలపై బలంగా కొట్టాడు. ఆనందరావు అక్కడికక్కడే కుప్పకూలి చనిపోయాడు. మంగళవారం గ్రామంలోని ఓ వ్యక్తి చెప్పడంతో పమిడిముక్కల సిఐ వై.చిట్టిబాబు, తోట్లవల్లూరు ఎస్సై సిహెచ్ అవినాష్ తన సిబ్బందితో ఆనందరావు మతదేహాన్ని పరిశీలించారు. ఆనందరావు మతదేహాన్ని ఉయ్యూరు ఏరియా ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. గుడివాడ డిఎస్పి ధీరజ్ వినీల్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం

ప్రజాశక్తి-ఉంగుటూరు: లారీని వెనుక నుండి కారు ఢీకొనడంతో కారు డ్రైవర్తో పాటు మరో వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందాడు. హనుమాన్ జంక్షన్కు చెందిన దాసరి ఫణి విక్రం కారు రిపేర్ నిమిత్తం సోమవారం విజయవాడ వెళ్లి మంగళవారం తెల్లవారుఝామున తిరిగి వస్తున్నాడు. ఆత్కూరు ఫ్లైఓవర్ మీదకు వచ్చేసరికి ముందు వెళ్తున్న లారీని అధిగమించబోయి కారు అదుపు తప్పి లారీని ఢీకొట్టింది. దీంతో కారు లారీ వెనుక భాగంలో కొంత మేర చొచ్చుకొని పోయి కారు ముందు భాగం నుజ్జునుజ్జు అయ్యింది. దీంతో కారు నడుపుతున్న మెకానిక్ రాజ్ (30), వెనుక కూర్చున్న నూతక్కి శ్రీనివాస్ (37)లకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతిచెందారు. ముందు సీట్లో కూర్చున్న కారు యజమాని ఫణి విక్రంకు స్వల్ప గాయాలయ్యాయి. మృతులు ఇద్దరు విజయవాడ కృష్ణలంకకు చెందిన వారుగా గుర్తించారు. ఆత్కూరు ఎస్ఐ సురేష్ చావా కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మౌనికకు ఎంఎల్ఏ అభినందన

ప్రజాశక్తి-కోడూరు: ఇంటర్మీడియట్ ఫలితాల్లో కోడూరులోని మారుతి కళాశాల విద్యార్థిని కొక్కిలిగడ్డ మౌనిక మొదటి సంవత్సరం ఎంపిసిలో 463 మార్కులతో స్టేట్ ఆరో ర్యాంక్ సాధించింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ జేవిఎస్ఎస్ మూర్తి ఇతర అధ్యాపకుల ఆధ్వర్యంలో అవనిగడ్డ నియోజకవర్గ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ చేతుల మీదుగా మౌనికను ఆమె తల్లిదండ్రులను శాలువా, మెమెంటోతో ఘనంగా సత్కరించారు.

నేడు స్మార్ట్మీటర్లపై రౌండ్టేబుల్ సమావేశం

ప్రజాశక్తి-గుడివాడ: సామాన్య ప్రజలకు పెనుభారంగా పరిణమించే విద్యుత్తు స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేయవద్దని డిమాండ్ చేస్తూ వామపక్షాలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బుధవారం ఉదయం పది గంటలకు గుడివాడ సిఐటియు కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం జరుగుతుందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్సిపి రెడ్డి చెప్పారు. ఈ సమావేశానికి ప్రజాసంఘాల నాయకులు పాల్గొని స్మార్ట్ మీటర్ల వల్ల వచ్చే కష్ట నష్టాలను వివరిస్తారన్నారు. ప్రజలందరూ ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ఎస్జిటిలకు మాన్యువల్ కౌన్సెలింగ్పై హర్షం

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు బదిలీలను మాన్యువల్ కౌన్సిలింగ్ విధానంలో జరపడానికి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల ఎస్టీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మద్ది బాబు రాజేంద్రప్రసాద్ ప్రధాన కార్యదర్శి చందోలు వెంకటేశ్వర్లు హర్షం వ్యక్తం చేశారు. ఎస్ జి టి బదిలీ దరఖాస్తు చేసుకునేవారు దాదాపు రెండు వేల పాఠశాలలను ఆన్లైన్ విధానంలో ఆప్షన్లను ఎంపిక చేసుకోవడం కష్టమని వారికి మాన్యువల్ కౌన్సిలింగ్ ద్వారా పాఠశాలల ఎంపిక సులభం అవుతుందని తెలియజేశారు. ఉపాధ్యాయుల న్యాయమైన కోరికను సానుకూలంగా పరిష్కరించడానికి చొరవ చూపిన మానవ వనరుల శాఖ మాత్యులు నారా లోకేష్ గారికి ధన్యవాదాలు తెలియజేశారు. మాన్యువల్ కౌన్సిలింగ్ ను పారదర్శకంగా నిర్వహించి సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు మేలు చేయాలని అధికారులను కోరారు.

చిన్నారులను అంగన్వాడీల్లో చేర్పించాలి

ప్రజాశక్తి-గుడివాడ: గుడివాడ పట్టణ పరిధిలోని 12,13,15 వార్డులలోని అంగన్వాడీ కేంద్రాలలో అంగన్వాడీ పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపివో ఎ విజయఫ్లారెన్స్ మాట్లాడుతూ 3 సంవత్సరాల వయస్సు నుండి 6 సంవత్సరాల వయస్సు వరకు గల చిన్నారులను అంగన్వాడీ కేంద్రంలో చేర్పించడం వలన చిన్నారులకు స్వేచ్ఛాయుతమైన విద్యను అందించిన వారవుతారని, ఆ వయస్సులో ఆటపాటల ద్వారా రకరకాల ఆట వస్తువులతో కథలు, పాటలు, సృజనాత్మకత కృత్యాలు, ప్రకృతి సందర్శన, ప్రత్యక్ష అనుభవాల ద్వారా చదవడం, రాయడం నేర్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ బికెడి

భవాని, నాగజ్యోతి, నజీరున్నీసా, ఏఎన్ఎం, ఆశా, అంగన్వాడీ కార్యకర్తలు వై గీత, ఎం స్వప్న తదితరులు పాల్గొన్నారు. **ఘంటసాల:** మూడు సంవత్సరాల వయసు నిండిన పిల్లలందరినీ అంగన్వాడీలో చేర్పించాలని సూపర్ వైజర్ డి.మేరీ అన్నారు. మంగళవారం ఘంటసాల మండల కేంద్రమైన శ్రీకాకుళం సెంటర్ నందు మన అంగన్వాడీ పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో భాగంగా మూడు సంవత్సరాలు నిండిన పిల్లలందరినీ అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ కనకదుర్గ, గ్రంథాలయ అధికారిణి సుజాత, హెచ్ఎం నాగబాబు పాల్గొన్నారు.

గృహ తనఖా రుణాల పరిమితి పెంపు

ప్రజాశక్తి-గూడూరు: కృష్ణా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ద్వారా అందించే తనఖా గృహ రుణాల పరిమితిని 40 లక్షలకు పెంచుతూ సీఈవో శ్యామ్ మనోహర్ మంగళవారం ఉత్తర్వులు జారీచేశారు. గూడూరు గ్రామ పరిధిలో ఇప్పటివరకు తనఖా గృహ రుణాల పరిమితి రూ.10 లక్షలు మాత్రమే ఉంది. విజయవాడ-మచిలీపట్నం జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న గూడూరులో ప్రస్తుతం భూముల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. అయినప్పటికీ కేడీసిసి బ్యాంకు మాత్రం రూ. పది లక్షలు పరిమితికి లోబడి మాత్రమే తనఖా రుణాలు ఇస్తూ వచ్చింది. ఈ నేపథ్యంలో కేడీసిసి బ్యాంక్ పూర్వ డైరెక్టర్ తలుపుల వెంకటకృష్ణారావు తనఖా గృహ రుణాల పరిమితిని పెంచాలంటూ సీఈఓకు లేఖ రాశారు దీనిపై స్పందించిన సీఈఓ శ్యామ్ మనోహర్ జూన్ 10 నుంచి తీసుకునే గృహ తన కారణాల పరిమితిని రూ.40 లక్షలకు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేశారు. కేడీసీసీ బ్యాంకు నిర్ణయం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రుణ పరిమితి పెంపుకు ప్రత్యేక చొరవ తీసుకున్న కేడీసీసీ బ్యాంక్ మాజీ డైరెక్టర్ తలుపుల వెంకట కృష్ణారావును అభినందిస్తున్నారు.

తెలుగు మహిళల నిరసన

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: మహిళలను కించపరిచే విధంగా వార్తలు రాసిన సాక్షి మీడియాను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ తెలుగు మహిళల ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహం ఎదుట ప్లకార్డులతో మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. సాక్షి న్యూస్ పేపర్లను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళలు లంకిశెట్టి నీరజ, పాలపర్తి పద్మజ, నలిగిలి వసంతకుమారి, నారగాని వాణి, వేమూరి శ్రీదేవి, ముక్కు రంగమని తదితరులు పాల్గొన్నారు. **గన్నవరం:** రాజధాని అమరావతి ప్రాంత మహిళలను ఉద్దేశించి సాక్షి టీవీ ఛానల్లో కృష్ణంరాజు అనే జర్నలిస్ట్ తీవ్ర అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేయడంపై గన్నవరం నియోజకవర్గ ఎన్డీఏ కూటమి మహిళా నేతలు నిరసన ర్యాలీ చేపట్టి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. మంగళవారం గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు నేతృత్వంలో గన్నవరంలోని క్యాంప్ కార్యాలయం

బందరులో తెలుగు మహిళల నిరసన

నుండి బస్టాండ్ మీదుగా గాంధీ బొమ్మ సెంటర్ వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ రాష్ట్ర తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి మూల్పూరి సాయి కళ్యాణి, రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి చిరుమామిళ్ల సూర్యనారాయణ ప్రసాద్ (సూర్యం), రాష్ట్ర టిడిపి వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి గూడవల్లి నరసింహారావు (నరసయ్య), రాష్ట్ర తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి మూల్పూరి సాయి కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

వలస కార్మికులు అనుమానాస్పద మృతి

ప్రజాశక్తి-నందివాడ: మండలంలో ఇద్దరు వలస కూలీలు అనుమానాస్పదంగా మృతిచెందిన ఘటన వెన్ననపూడి గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం అస్సాంకు చెందిన బిశాల్ బసుమత్రి (25), జహర్లల్ దోయిమరి (36) కుటుంబంతో కలిసి వెన్ననపూడి గ్రామంలో ఉంటున్నారు. ఓ ఆక్వా చెరువు వద్ద వలస కూలీలుగా జీవనం సాగిస్తున్నారు. మంగళవారం ఉదయం అనుమానాస్పద స్థితిలో ఇద్దరు కూలీల శరీరాలు మంటల్లో కాలిపోయి చనిపోయారు. శరీర భాగాలను ఘటన స్థలంలో ఉన్న పరికరాలను మంగళగిరి ఆర్ఎఫ్ఎస్ ల్యాబ్కి పంపించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.

ముస్తాబాద పెద్ద చెరువులో మట్టి తవ్వకాలు

ట్రాక్టర్ ఢీకొని ఒకరికి గాయాలు

ప్రజాశక్తి-గన్నవరం: మండలంలోని ముస్తాబాద్ గ్రామ పంచాయతీ వెదురుపావులూరు రెవిన్యూ పరిధిలోని పెద చెరువు లో పూడికతీత కింద మట్టి తవ్వకాలు ఏడు రోజులుగా జరుగుతున్నాయి.

మంగళవారం ముస్తాబాద్ హైస్కూల్ వద్ద మట్టి ట్రాక్టర్ ఢీకొని సూరంపల్లికి చెందిన గజ్జల వెంకటేశ్వరరావు తీవ్ర గాయాలకు గురయ్యాడు. మట్టి లోడు ట్రాక్ ర్ స్పీడ్గా వెళ్లడంతో ప్రమాదం జరిగింది. వెంకటేశ్వరరావును విజయవాడలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. పెద్ద చెరువు 260 ఎకరాల విస్తీర్ణంలో ఉంది. 200 ఎకరాలు నీరు లేకుండా ఖాళీగా ఉంది. దీంతో కొంతమంది కళ్ళు మట్టిపై పడ్డాయి. ఇరిగేషన్ నుంచి కొద్దిగా అనుమతులు తీసుకుని 200 ప్రొక్లైన్లు పెట్టి సుమారు 400 ట్రాక్టర్లతో మట్టి తరలిస్తున్నారు. 500 నుండి రూ.600 చొప్పున మట్టికి వసూలు చేస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. లోడింగ్ చేసినందుకు ప్రొక్లైన్ కిరాయి కింద ట్రాక్టర్ కి రూ 80 తీసుకుంటున్నారట. మిగిలింది ఎవరి జేబులలోకి వెళ్తుందో తెలియదు. గ్రామ పంచాయతీ కైతే ఆశీలు ఏమీ లేవు. ప్రమాదం జరిగిన వెంటనే సమాచారం తెలుసుకున్న ఆర్డీవో అధికారులు హుటాహుటిన చెరువు వద్దకు వచ్చారు. అప్పటికే విషయం తెలుసుకున్న ట్రాక్టర్ల యజమానులు వాహనాలతో పరారయ్యారు. ట్రాక్టర్లకు కాగితాలు లేకపోవడమే కారణమని చెబుతున్నారు. గన్నవరం పోలీసులు ప్రమాదం వివరాలు సేకరిస్తున్నారు.

కంచికచర్లలో పరీక్షిస్తున్న వైద్య సిబ్బంది

ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి - కంచికచర్ల : గ్రంథాలయంలో మంగళవారం విజయవాడకు చెందిన అమరావతి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కంటి ఆసుపత్రి వైద్య నిపుణులు డాక్టర్ నాదేళ్ల వేణు ఆధ్వర్యంలో సిబ్బంది పాల్గొని సుమారు 225 మందికి కంటి పరీక్షలు చేసి ఉచితంగా చుక్కల మందులు పంపిణీ చేశారు. సుమారు 48కి శుక్లమూ ఉన్నట్టు గుర్తించి ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా ఆపరేషన్లు చేయిస్తున్నారు. ఈ క్యాంపులో కృష్ణ సోమిషియారం మల్టీస్పెషలిటీ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ ఎం.నీలిమ, చిన్నపిల్లల అత్యవసర వైద్య నిపుణురాలిచే పిల్లలు, స్త్రీలను పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గ్రంథాలయ అధికారి రామచంద్రుడు కొమ్మనా బోసు వాసవి ఫణి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : స్థానిక 44వ డివిజన్, విద్యాధరపురం సెంటర్ వద్ద మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. బిజెపి సీనియర్ నేత రెడ్డిపల్లి రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరాన్ని ఎంఎల్ఎ కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ ప్రారంభించారు. పలగాని ఐ హాస్పిటల్ నేత్ర వైద్యులు డాక్టర్ ప్రజ్ఞ పర్యవేక్షణలో ఈ శిబిరంలో సుమారు 120 మందికి నేత్ర వైద్య పరీక్షలు నిర్వహించారు. వారిలో 20 మందికి శుక్లాలకు ఆపరేషన్ అవసరమని వైద్యులు నిర్ధారించారు. అర్హులైన వారికి పలగాని ఐ హాస్పిటల్‌లో ఉచితంగా శస్త్ర చికిత్సలు నిర్వహిస్తామని వైద్యులు తెలిపారు. స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున హాజరై వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి దుర్గారావు, ఎన్‌డిఎ కూటమి నేతలు నారిండి కిషోర్, ఏసుబాబు, శ్రీను, వెంకటేష్, మంగళపురి మహేష్, వేంపలి గౌరీ శంకర్,టి.ఎన్.ఎస్.ఎఫ్ భాను తదితరులు పాల్గొన్నారు.

జీవనశైలిలో మార్పుతోనే గుండెపోటు నివారణ

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : అనూహ్యంగా పెరిగిపోతున్న హార్ట్ ఎటాక్‌లను నివారించాలంటే ప్రజలు తమ జీవనశైలిలో మార్పులు చేసుకోవడం అత్యంత అవసరమని ప్రముఖ వైద్య నిపుణులు పి.గురుప్రసాద్ పేర్కొన్నారు. వాసవ్య నర్సింగ్ హెరీమ్‌లో డాక్టర్ సమరం అధ్యక్షతన మంగళవారం జరిగిన ఆరోగ్య సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని 'గుండెపోటు నివారణ' అంశంపై ప్రసంగించారు. ఆధునిక యుగంలో మారిన మనిషి జీవనశైలితో హార్ ఎటాక్‌లు ఎక్కువయ్యాయన్నారు. అధిక రక్తపోటు, మధుమేహం, అధిక కొలెస్ట్రాల్, పొగ తాగడం, మద్యం సేవించడం, శారీరక శ్రమ తగ్గుదల, మానసిక వత్తిడి హార్ట్ ఎటాక్ రావడానికి ముఖ్య కారణాలు అన్నారు. హార్ట్ ఎటాక్‌ను నివారించాలంటే ప్రతి ఒక్కరూ రోజూ కనీసం 30 నిముషాలు పాటు నడక, యోగా, వ్యాయామం చేయడంతో పాటు పొగతాగడం, మద్యం సేవించడం మానేయాలన్నారు. కొలెస్ట్రాల్, రక్తపోటు, మధుమేహాన్ని అదుపులో ఉంచుకోవాలన్నారు. మితంగా తినడం, అధిక నూనె, మసాలా, ఉప్పు ఉన్న ఆహారాన్ని పరిమితం చేయాలని, రోజూ తాజా కూరగాయలు, పండ్లు తీసుకోవడం ఎంతో అవసరం అన్నారు. మానసిక వత్తిడిని తగ్గించుకోవడంతో పాటు ఏడాదికోసారి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ఎంతో ముఖ్యం అన్నారు. ఛాతిలో తీవ్రమైన నొప్పి అనిపిస్తున్నా, ఒంట్లో నీరసంగా ఉండి చెమటలు పట్టడం, చెయ్యి, దవడ, భుజానికి నొప్పి కలుగుతున్నా వెంటనే డాక్టరుని సంప్రదించాలని సూచించారు. హార్ట్ ఎటాక్ గురించి సరైన అవగాహన కలిగి ఉండి ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకుంటే పెరుగుతున్న హార్ట్ ఎటాక్‌లను చాలావరకు నివారించవచ్చన్నారు. సదస్సులో పాల్గొన్న పలువురు ప్రశ్నలడిగి సందేహాలు నివృత్తి చేసుకున్నారు.

మహిళలకు బహిరంగ క్షమాపణలు చెప్పాలి

మహిళా, యువజన, విద్యార్థి సంఘాల నిరసన ర్యాలీ

కొవ్వొత్తులతో నిరసన తెలుపుతున్న మహిళలు

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : సాక్షి టీవీ ఛానెల్‌లో అమరావతి మహిళలను అవమానపరిచేలా మాట్లాడిన వారు ప్రజలకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ మంగళవారం పలుచోట్ల మహిళ, యువజన విద్యార్థి సంఘాలు, అమరావతి మహిళలు ఆందోళనలు నిర్వహించారు. పశ్చిమ నియోజకవర్గంలో ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీ పంజా సెంటర్ దగ్గర గల గణపతి రావు రోడ్డు లోని పశ్చిమ నియోజకవర్గ టిడిపి కార్యాలయం నుంచి చిట్టినగర్ సెంటర్ వరకు సాగింది. **జగ్గయ్యపేట :** మహిళలు జగ్గయ్యపేట మండలం చిల్లకల్లులో ర్యాలీ నిర్వహించారు. **నందిగామ :** నందిగామలో టిడిపి, కూటమి నాయకులు ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య కార్యాలయం నుండి గాంధీ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీగా గాంధీ సెంటర్‌కు చేరుకొని జగన్, వైయస్ భారతి, సజ్జల రామకృష్ణ రెడ్డి, కొమ్మినేని శ్రీనివాసరావు దిష్టిబొమ్మలు దగ్ధం చేశారు. కార్యక్రమంలో నందిగామ మున్సిపల్ చైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి, టిడిపి పట్టణ అధ్యక్షుడు ఏచూరి రాము, మండల అధ్యక్షుడు వీరంకి వీరాస్వామి, పాల్గొన్నారు. **విజయవాడ :** సింగ్‌నగర్‌లోని సెంట్రల్ నియోజకవర్గం టిడిపి కార్యాలయం వద్ద నుంచి అంబేద్కర్ బొమ్మ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొండా ఉమా సాక్షి ప్రతులను దహనం చేశారు.

ఏ ఒక్క హామీ నెరవేరలేదు : సిపిఎం

ప్రజాశక్తి - నందిగామ : టిడిపి కూటమి ప్రభుత్వం సంవత్సరం పాలన హామీలకే పరిమితమై ఆచరణలో పూర్తిగా విఫలమైనదని సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కమిటీ కార్యదర్శి వర్గ సభ్యులు కోట కళ్యాణ్ విమర్శించారు. మంగళవారం రాత్రి నందిగామ సుందరయ్య భవనంలో సిపియం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోట కళ్యాణ్ మాట్లాడుతూ నందిగామ నియోజకవర్గంలో శాసనసభ్యులు తంగిరాల సౌమ్య ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఇంతవరకు ఒక్కటి కూడా నెరవేరలేదని పేర్కొన్నారు. ముఖ్యంగా నందిగామలో శాశ్వత మంచినీటి పథకం ప్రజలకు తాగునీరు పూర్తిస్థాయిలో అందించడంలో విఫలమయ్యారన్నారు. వంద పడకల ఆసుపత్రి నిర్మాణం ఆచరణలో పురోగతి లేదన్నారు. కార్మికులకు ఆటోనగర్ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీ ఎలాంటి ఆచరణ కాలేదని విమర్శించారు. వేదాద్రి ఎత్తిపోతల పథకం మరమత్తులకు నిధులు తీసుకువస్తే రైతాంగాన్ని ఆదుకుంటామన్నారు. కానీ ఇంతవరకు ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదని రైతులు సాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నందిగామ కార్యదర్శి కటారపు గోపాల్ , కమిటీ సభ్యులు సయ్యద్ ఖాసిం, కర్రీ వెంకటేశ్వరరావు, గోపి నాయక్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

ముఠా కార్మికుల సమస్యలు తెలుసుకుంటున్న సత్యబాబు

ప్రజా శక్తి- విజయవాడ సిటీ : 50 డివిజన్ పర్యటనలో భాగంగా గొల్లపాలెం గట్టు ప్రాంతంలో స్థానిక కార్పొరేటర్ బి.సత్యబాబు మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా బిల్డింగ్ మెటీరియల్ ముఠా కార్మికులు ఇతర వృత్తుల ప్రజలను కలిసి వారు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకున్నారు. ఇసుక కొరత వల్ల ఉపాధి తగ్గుతుందని, పనుల్లో జరుగుతున్న ప్రమాదాలకు కార్మికులకు ఎటువంటి భద్రత సంరక్షణ చర్యలు లేవని సత్య బాబు దగ్గర వాపోయారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏడాది పాలన పూర్తవుతున్న కూటమి ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు అమలు చేయకుండా సంక్షేమ పథకాలు అందించకుండా మోసగించడం అన్యాయమన్నారు. భవన నిర్మాణరంగ కార్మికుల కష్టార్జితం శ్రమతో పోగు చేసిన లేబర్ సెస్ సుమారు రూ.1200 కోట్లను గత ప్రభుత్వం దుర్వినియోగం చేసిందన్నారు. జులై 9న కార్మికుల హక్కుల కోసం, సంక్షేమ బోర్డు సాధన కోసం జరుగుతున్న సమ్మెలో కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

కళారూపాల ద్వారా ప్రజల్లో చైతన్యం

ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు రంగారెడ్డి

మాట్లాడుతున్న రంగారెడ్డి

ప్రజాశక్తి - తిరువూరు : సమాజాన్ని పట్టి పీడిస్తున్న దోపిడీ వ్యవస్థపై, అణిచివేతకు గురవుతున్న వివిధ వర్గాల ప్రజలను విముక్తి చేసేందుకు ప్రజా నాట్యమండలి కళారూపాల ద్వారా ప్రజలను చైతన్యం చేస్తుందని ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షులు రంగారెడ్డి అన్నారు. ప్రజా నాట్యమండలి తిరువూరు పట్టణ, రూరల్ మహాసభలు తిరువూరు మండలం, మల్లెల గ్రామంలో సాంబారు వెంకటేశ్వర్లు అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ముందుగా మహిళా కళాకారులు కోలాట నృత్యం ప్రదర్శించి గ్రామస్తులను అలరించారు. ప్రపంచీకరణతో అంతరించిపోతున్న కళారంగానికి ప్రజానాట్యమండలి జీవం పోస్తుందని బుర్రకథ కళాకారులు దార్ల ఏసుపాదం బొద్దుకోల్ల ముత్తయ్య అన్నారు. అంతరించిపోతున్న కళారంగాన్ని ప్రజా నాట్యమండలి బతికించటమే కాకుండా వద్ధ కళాకారుల ఆర్థిక సంక్షేమానికి కషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ సమస్యలపై కళారూపాల ద్వారా ప్రజలను చైతన్యం చేయాల్సిన బాధ్యత ప్రజానాట్య మండలిపై ఉందన్నారు. ప్రభుత్వం ప్రోత్సాహాలు అందజేసి కళాకారులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

అనంతరం ప్రజా నాట్యమండలి తిరువూరు మండల అధ్యక్షులుగా దార్ల ఏసుపాదం, కార్యదర్శిగా సాంబారు వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులుగా బొద్దుకోళ్ల ముత్తయ్య, వై.సురేష్, ఎ.చెన్న కేశవులు, దార్ల సునీత ఎన్నికయ్యారు. తిరువూరు పట్టణ ప్రజానాట్య మండలి అధ్యక్ష కార్యదర్శులుగా కూరపాటి వెంకటరత్నం పం తంగి తులసిరాణి, కమిటీ సభ్యులుగా మోటూరి వెంకట లక్ష్మీ, మేడిది లక్ష్మి, మేడిపల్లి నాగమణి, కొలికపోగు తిరుపతమ్మ, మంగళగిరి తిరుపతి రావులు ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్య మండలి జిల్లా నాయక్ పంబి వెంకటేశ్వ రరావు, సోమా యోహాను, ప్రజా సంఘాల నాయకులు పి.శ్రీనివాసరావు, ఏ.రవి తదితరులు పాల్గొన్నారు.

కళ్లజోళ్లు పంపిణీ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని చిల్లకల్లు గ్రామ హైస్కూల్‌లో గత వారంలో జయప్రద ఫౌండేషన్ చైర్మన్ తొండపు దశరథ జనార్దన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరంలో కంటి లోపాలను గుర్తించిన 84 మందికి మంగళవారం సమన్వయ కమిటీ సభ్యులు నెట్టెం శివరాం, వైవిఎస్ రెడ్డి, రావూరి విశ్వనాథం, రావూరి శ్రీనివాసరావు, మహేష్, ఆలూరి రమణ కళ్లజోళ్లను అందజేశారు. జయప్రద ఫౌండేషన్ కోఆర్డినేటర్ కట్టా వెంకట నరసింహారావు మాట్లాడుతూ కంటి శుక్లాలు, పొరలు ఉన్నవారికి త్వరలో విజయవాడ శంకర్ నేత్రాలయంలో ఆపరేషన్‌లు చేయిస్తామన్నారు.

శామ్‌సంగ్ ఆర్ అండ్ డి ఇనిస్టిట్యూట్ స్టార్టప్ సమ్మిట్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : శామ్‌సంగ్ ఆర్ అండ్ డి ఇనిస్టిట్యూట్ తన మూడవ స్టార్టప్ సమ్మిట్‌ను విజయవంతంగా నిర్వహించిందని సంస్థ మార్కెటింగ్ ఇంచార్జి కె.ప్రతాప్ తెలిపారు. నగరంలోని శాంసంగ్ రీజినల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన వివరాలు తెలిపారు. ఈ డైనమిక్ ఈవెంట్ వినూత్న సాంకేతికతను ప్రదర్శించేందుకు, ప్రభావవంతమైన భాగస్వామ్యాలను ప్రోత్సహించేందుకు, భవిష్యత్తు ఆవిష్కరణలపై చర్చలకు ప్రేరణనివ్వడమే లక్ష్యంగా నిర్వహించినట్లు తెలిపారు. ఆరోగ్య సంరక్షణ, లాంగ్వేజ్ మోడల్‌లు, ఆడియో డీప్ ఫేక్ డిటెక్షన్, ఎక్స్టెండెడ్ రియాలిటీలలో అత్యాధునిక పురోగతులపై దృష్టి సారించినట్లు తెలిపారు. తాజా ఎడిషన్ ఎఐ-ఫస్ట్ స్టార్టప్‌లు, గ్లోబల్ టెక్ లీడర్లను ఒకచోట చేర్చిందన్నారు. బలమైన సాంకేతిక భాగస్వామ్యాలు, క్రాస్-ఇండస్ట్రీ సహకారం, ప్రతిభను వేగవంతం చేయడం ద్వారా నూతన ఆవిష్కరణ చేసినట్లు తెలిపారు. పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడానికి శామ్‌సంగ్ అచంచలమైన నిబద్ధతకు ఇది నిదర్శనంగా పనిచేసిందన్నారు.

మోడల్ ప్రాథమిక పాఠశాల ప్రారంభం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ప్రభుత్వ పాఠశాలల పిల్లలకు మరింత అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ప్రభుత్వం తీసుకున్న ప్రతిష్టాత్మక చర్యలలో భాగంగా ఈ విద్యా సంవత్సరం నుండి బాలుర ఉన్నత పాఠశాలలో 1 నుండి 5 తరగతుల వరకు మోడల్ ప్రాథమిక పాఠశాల ప్రారంభించినట్లు హెచ్ఎం జి.నిక్సన్ తెలిపారు. ఈ సంవత్సరం నుంచే అడ్మిషన్లు జరుగుతున్నాయని, ఉచిత పాఠశాల పుస్తకాలు, మధ్యాహ్న భోజనం, యూనిఫామ్స్ ఉచిత హాస్టల్ వసతి కూడా ఉందని, తల్లిదండ్రులు మోడల్ పాఠశాలను ఉపయోగించుకోవాలని కోరారు.

పశువుల దాణా అందజేస్తున్న ఎంఎల్ఎ మండలి

పశుపోషకులకు ప్రభుత్వం అండ : మండలి

ప్రజాశక్తి-మోపిదేవి: పశుపోషకులకు కూటమి ప్రభుత్వం బాసటగా నిలుస్తోందని అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ పేర్కొన్నారు. మోపిదేవిలోని పశు వైద్యశాల వద్ద వైద్యాధికారి డాక్టర్ నందకిషోర్ ఆధ్వర్యంలో సబ్సిడీపై పశువుల దాణాను మంగళవారం బుద్ధప్రసాద్ పంపిణీ చేశారు. డాక్టర్ నందకిషోర్ అధ్యక్షతన నిర్వహించిన రెండవ విడత పశువుల దాణా పంపిణీ కార్యక్రమంలో బుద్ధప్రసాద్ రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పశుపోషకులకు బాసటగా నిలిచేందుకు ప్రభుత్వం పశువుల రైతులకు 50 శాతం సబ్సిడీపై పశువుల దాణాలు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షురాలు రావి దుర్గావాణి, సర్పంచ్‌లు నందిగం మేరీ రాణి, దిడ్ల జానకీ రాంబాబు, ఎంపీటీసీ సభ్యులు కొమ్ము పవన్, జనసేన పార్టీ మండల అధ్యక్షులు పూషడపు రత్న గోపాల్, మాజీ సర్పంచ్ రావి నాగేశ్వరరావు, వేములపల్లి రవిచంద్ర, పాలకేంద్రం అధ్యక్షులు బొందలపాటి వరప్రసాద్, కోసూరు శివాజీ, పిఎసిఎస్ మాజీ చైర్మన్ కామిశెట్టి వెంకటసురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల ధర్నా

ప్రజాశక్తి-ఉయ్యూరు:

గండిగుంట గ్రామపంచాయతీలో పారిశుధ్య కార్మికుల వేతనం మహిళలకు రూ.9 వేలు, పురుషులకు రూ.10 వేలు ఒప్పందం ప్రకారం ఇవ్వకుండా కాంట్రాక్టర్ జీతంలో కోత విధించి ఇబ్బంది పెడుతున్నాడని, దీనికి నిరసనగా మంగళవారం కార్మికులు విధులను బహిష్కరించి పంచాయతీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని పంచాయతీ కార్మికులకు నెలకు పదిహేను వేల చొప్పున చెల్లించాలని జీవో ఉందని

నిరసన తెలుపుతున్న పారిశుధ్య కార్మికులు

ఏపీ పంచాయతీ కార్మికుల సంఘం మండల కార్యదర్శి సజ్జా బాలగంగాధర్ డిమాండ్ చేశారు. కాంట్రాక్టర్‌గా టెండర్ దక్కించుకున్న గెత్తం రాజేష్ ఒప్పందం చేసుకున్న ప్రకారం జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

ఎండియు వాహనాలను కొనసాగించాలి



ప్రజాశక్తి-కంకిపాడు: రేషన్ వాహనాలను కొనసాగొంచాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో డిప్యుటీ తహసీల్దార్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ ఎండియు వాహనాల ద్వారా ప్రజలకు ఇంటివద్దకే బియ్యం అందించటం ఎంతో సౌకర్యంగా ఉంటుందన్నారు. వాహనం వచ్చే సమయానికి కూలీ పనులకు వెళ్లే పేదలకు తరువాత రేషన్ డిపో వద్ద సరుకులు తీసుకునేట్లుగా ఏర్పాటు చేయాలే తప్ప మొత్తం వ్యవస్థను రద్దు చేయడం తగదన్నారు. బియ్యం అక్రమ రవాణా జరిగితే దానిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని, నాణ్యమైన సన్నబియ్యం సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నిత్యావసర సరుకులు అన్నింటిని సరఫరా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు రంగారావు, మండల కార్యదర్శి నరేష్, మండల కమిటీ సభ్యులు శివశంకర్, శ్రీహరి, కుమారి, నాంచారయ్య, దివ్య ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రారంభం

ప్రజాశక్తి-నందివాడ: మండలంలోని జనార్ధనపురం గ్రామపంచాయతీ పరిధిలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధుల రూ.30.50 లక్షలతో నిర్మించిన ఎంఎన్‌కె రోడ్డు నుండి నూతలపాడు ఎస్సీ కాలనీ వరకు సిసి రోడ్డు, రూ.50 లక్షలతో నిర్మించిన బి మస్తాన్ ఇంటి నుండి బత్తుల శేఖర్ ఇంటి వరకు రోడ్డును ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, నందివాడ మండల అధ్యక్షులు దానేటి సన్యాసిరావు, తాసిల్దార్ ఎన్.గురుమూర్తి, ఎంపీడీవో పి.మల్లేశ్వరి, జనార్ధనపురం గ్రామ ప్రత్యేక అధికారి మీర్జా అమీర్ బాష పాల్గొన్నారు.

సిఎం సహాయనిధి అందజేత

ప్రజాశక్తి-గన్నవరం: రోగుల పాలిట ముఖ్యమంత్రి సహాయనిధి వరంగా మారి వారిని ఆర్థికంగా ఆదుకుంటుందని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పేర్కొన్నారు. గన్నవరం నియోజకవర్గం లోని పలువురు రోగులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన ఎల్ఓసిలు, చెక్కులను రోగుల కుటుంబ సభ్యులకు యార్లగడ్డ అందజేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం రాత్రి జరిగిన కార్యక్రమంలో పలువురికి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న రోగులకు వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. పేద రోగులకు కార్పొరేట్ వైద్యం అందించేందుకు తమ ప్రభుత్వం ఆరోగ్య భీమాను ప్రవేశపెట్టేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గూడపాటి తులసి మోహన్, ఆవిర్నెని భవాని శంకర్, కాజ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

దాతల సహకారంతో ట్యాంకు నిర్మాణం

ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరం మండలం కేసరపల్లి శివారు వి.ఎన్.పురం గ్రామంలోని ఎంపిపి పాఠశాలలో దాతల సహకారంతో సౌకర్యాలు సమకూరుతున్నాయి. పిల్లల అవసరాల కొరకు నీళ్ల ట్యాంకు కావాలని ప్రధానోపాధ్యాయులు కోరగా వెంటనే రూ.25 వేలతో కాలనీకి చెందిన పొట్లూరి దాబా అధినేత రాంప్రసాద్ ట్యాంక్ నిర్మిస్తున్నారు. పేద పిల్లలు చదువుకునే పాఠశాల అభివృద్ధిలో భాగస్వామి కావడం సంతోషంగా ఉందని రాంప్రసాద్ చెప్పారు.

విద్యార్థికి అభినందన

ప్రజాశక్తి-కోడూరు: కోడూరులోని రవితేజ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌కు చెందిన కొరివి శృతిసాత్విక్ పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించినందుకు సోమవారం బందరులో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ చేతుల మీదుగా రూ.20 వేలు, మెడల్, మెమెంటో, ప్రసంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని పాఠశాల డైరెక్టర్ వల్లభనేని వరప్రసాద్, కరెస్పాండంట్, కోట వెంకటేశ్వరరావు, గౌరవ సలహాదారు కోట వెంకట సుబ్బారావు, ప్రిన్సిపాల్ కె.అనిల్‌కుమార్ అభినందించారు.

బాల్య వివాహాలతో నష్టాలపై అవగాహన

ప్రజాశక్తి-గన్నవరం: బాల్య వివాహాలు చేసుకోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయని ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మావతి అన్నారు. మంగళవారం గన్నవరం దళితవాడలోని అంబేద్కర్ పార్కులో బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలపై బాలికల శిక్షణా కార్యక్రమం జరిగింది. పద్మావతి మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండకుండా వివాహం చేసుకోకూడదన్నారు. తల్లిదండ్రులు కూడా చిన్న పిల్లలకు వివాహాలు చేయాలనే ఆలోచన విరమించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు రాచేటి పేర్మి, జ్యోతి, అరుణ, భవాని పాల్గొన్నారు. **ఉంగుటూరు:** కిశోర బాలికల ఎదుగుదల, భద్రత మనందరి బాధ్యత అని ఆత్కూరు సర్పంచ్ భూతపాటి ఎస్తేరు అన్నారు. మంగళవారం మండలంలోని ఆత్కూరు అంగన్వాడీ-2 కేంద్రంలో కిశోర వికాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కిశోర బాలికల ఆరోగ్యం, పరిశుభ్రత పట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జి.అప్పారావు, అంగన్వాడీ కార్యకర్తలు మంగమ్మ పాల్గొన్నారు. బాల్యవివాహాలను అరికట్టాలని, ప్రతి ఆడబిడ్డ విద్యను అభ్యసించేలా చూడాలని తాసిల్దార్ జె.విమలాకుమారి అన్నారు. తేలప్రోలు పంచాయతీ కార్యాలయంలో జరిగిన కిశోర వికాసం కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి ఎన్ రాజేంద్రప్రసాద్, ఐసిడిఎస్ సూపర్వైజర్ బి పద్మాదేవి, ప్రొడక్షన్ కమిటీ కౌన్సిలర్ జే స్వరాజ్యం తదితరులు పాల్గొన్నారు. **గుడ్లవల్లేరు:** మండలంలోని ప్రతి సచివాలయ పరిధిలో కిశోర వికాసం వేసవి ముగింపు శిక్షణ శిబిరాలను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ ఈవూరి వాణి మాట్లాడుతూ బాల్య వివాహాల వలన కలిగే నష్టాలను వివరించారు. కిశోర బాలికలకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు జే ఈశ్వరి కుమారి, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. **మొవ్వ:** మొవ్వ ప్రాజెక్టు కూచిపూడి సెక్టార్‌లోని పెదపూడి-1 అంగన్వాడి కేంద్రంలో పెదపూడి పంచాయతీ పరిధిలోని కిశోర బాలబాలికలను డిసిపియు చంద్రిక అవగాహన కల్పించారు. అనంతరం ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవ్య మహిళా మండలి పిసి ఉషారాణి, ఎఎన్ఎం బుజ్జి, ఐసిడిసి సూపర్వైజర్ ఏఎస్ కళ్యాణి పాల్గొన్నారు. **కంకిపాడు:** తాడిగడప మున్సిపాలిటీ పరిధిలోని పోరంకి బిజెఆర్ నగర్‌లోని అంగన్వాడీ కేంద్రంలో కిశోర్ బాలికలకు ఆటల పోటీలు నిర్వహించారు. సిడిపిఓ బేబీ సుకన్య విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. పెనమలూరు మండల పరిధిలోని గంగూరు, గోశాల, వణుకూరు గ్రామాలలో గల అంగన్వాడీ కేంద్రాలలో బాల్య వివాహాలు వల్ల కలిగే దుష్ప్రభావాలను ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ బేబీ సుకన్య వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కె శ్రీలత తదితరులు పాల్గొన్నారు. **బంటుమిల్లి:** కృత్తివెన్ను మండలం నిడమర్రు గ్రామపంచాయతీ వర్లగొందితిప్ప గ్రామంలో సిడిపిఓ సముద్రవేణి బాల్య వివాహాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రాఘవమ్మ తదితరులు పాల్గొన్నారు. **గుడివాడ :** గుడివాడ పట్టణ పరిధిలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలలో అట్టహాసంగా కిశోర వికాసం వేసవి శిక్షణా తరగతులు మంగళవారం ముగిశాయి. ఈ సందర్భంగా గుడివాడ సెక్టార్ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలలో ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి ఎ విజయఫ్లారెన్స్ మాట్లాడుతూ బాల్య వివాహాల వలన కలిగే దుష్ప్రభావాలు నివారణ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్స్ బికెడి భవాని, నాగజ్యోతి, ఎడి నజీరున్నీసా పాల్గొన్నారు. గుడివాడ రూరల్ మండలంలోని వలివర్తిపాడు

గుడివాడలో...

గ్రామంలో జరిగిన కార్యక్రమంలో సూపర్ వైజర్ నాగజ్యోతి, మహిళా పోలీసు రజని, ఏఎన్ఎం భాగ్యశ్రీ, అంగన్‌వాడీ కార్యకర్తలు డి కస్తూరిబాయి, రంగమ్మ, కెవి రమణ తదితరులు పాల్గొన్నారు. **ఉయ్యూరు:** కంకిపాడు ఐసీడీఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన కిశోరి వికాసం వేసవి శిక్షణ ముగిసింది. ఈ సందర్భంగా కాటూరులో మంగళవారం ఏర్పాటుచేసిన ముగింపు కార్య క్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ బేబీసరోజిని బాల్యవివాహాల వల్ల కలిగే దుష్ప్రభావాలు వివరించారు. **తోట్లవల్లూరు:** బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, ప్రతి తల్లి తండ్రి తమ పిల్లల ఆరోగ్యం బాగుండాలని ఆకాంక్షిస్తూ బాల్యవివాహాలు చేయకుండా ఉండాలని ఏఎన్ఎం రాజేశ్వరి, గ్రామ మహిళా సంరక్షణ అధికారి పధ్విజ అన్నారు. కిశోర వికాసం కార్యక్రమం ముగింపు సందర్భంగా దేవరపల్లి అంగన్వాడి పరిధిలో మంగళవారం కిశోర బాలికల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి, గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అంగన్వాడి కార్యకర్త లక్ష్మి, ఎం రత్నకుమారి, లక్ష్మీ తిరుపతమ్మ, అరుణకుమారి, భారతి తదితరులు పాల్గొన్నారు. **అవనిగడ్డ:** మండల పరిధిలోని పులిగడ్డ గ్రామపంచాయతీ పరిధిలో కిశోరి వికాసం బాల్య వివాహాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ డాక్టర్ దాసరి విజయ్ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ విజయకుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి బి అనిత, ఏఎన్ఎం సుగుణ పాల్గొన్నారు.

పోరంకిలో...

గుడ్లవల్లేరులో...

బంటుమిల్లిలో...

మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికుల నిరసన

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ మున్సిపాలిటీ పరిధిలో ఇంజనీరింగ్ కార్మికులు సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం నందిగామ మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. సిఐటియు జిల్లా కార్యదర్శి కటారపు గోపాల్ మాట్లాడుతూ ఇంజినీరింగ్ కార్మికుల సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేశారు. 14 రోజుల్లో ఇంజనీరింగ్ కార్మికుల సమస్యల పరిష్కరించకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మేనేజర్‌కు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కె.గోపాల్ మాట్లాడుతూ మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు జీతాలు పెంచాలని, జూన్ 6 నుండి 14 రోజుల తర్వాత ఏ రోజు నుండి అయినా రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మెలో పాల్గొంటామని తెలిపారు. కనీస వేతనం రూ.21వేలు రూ24,500 జీతాలు పెంచి చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ నాయకులు సైదా, కండేల శీను, పరిమి రవి, దాసు, శ్రావణ్, బేబి, పల్లేకంటి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

రైతులు సాగుచేసుకుంటున్న కొండ పోరంబోకు భూమి

కొండ పోరంబోకు సాగుదారులకు పట్టాలివ్వాలి

ప్రజాశక్తి - వీరులపాడు : మండలంలో నరసింహారావుపాలెం రెవెన్యూ పరిధిలో కొండం పోరంబోకు ప్రభుత్వ సాగు రైతుల్ని గుర్తించి పట్టాలివ్వాలని వీరులపాడు మండల సిపిఎం కార్యదర్శి చాట్ల రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలో జుజ్జూరు చెన్నారావు పాలెం అల్లూరు జయంతి దొడ్డ దేవరపాడు జమ్మవరం గ్రామాల్లో ప్రభుత్వ భూముల్లో దళితులు మైనారిటీలు అనేక సంవత్సరాల నుంచి సాగు చేసుకుంటూ జీవనం చేసుకుంటున్నారని సాగుదారులను గుర్తించి పట్టాలివ్వాలని కోరారు. ఈ మేరకు అధికారులకు మంగళవారం వినతిపత్రం అందజేశారు.

పైడిమర్రి జయంతి వేడుకలు

ప్రజాశక్తి - తిరువూరు : ప్రతిజ్ఞ ఉద్దేశాలను అవగాహన చేసుకుంటే ప్రజా స్వామ్య విలువలను, జాతీయ సమైక్యతను, భిన్నత్వంలోని ఏకత్వాన్ని బాల్యం నుంచే కాపాడుకోవచ్చని అరసం కృష్ణా జిల్లా కార్యదర్శి రేపాక రఘునందన్, తిరువూరు రచయితల సంఘం అధ్యక్షురాలు ఉయ్యూరు అనసూయ అన్నారు. మంగళవారం భారతదేశం నా మాతృభూమి ప్రతిజ్ఞ రచయిత పైడిమర్రి వెంకట సుబ్బారావు 109వ జయంతి వేడుకలు తిరువూరు ఘనంగా నిర్వహించారు. అయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. మల్లెల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పైడిమర్రి విగ్రహానికి ఉపాధ్యాయులు ఎం.రాంప్రదీప్ తదితరులు పూలమాలవేసి నివాళులర్పించారు.

బాల్య వివాహాలను అరికట్టాలి

ప్రజాశక్తి - వీరులపాడు : బాల్యవివాహాలను అరికట్టాల్సిన బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరిపై ఉందని వైద్యురాలు నందిని పేర్కొన్నారు. వీరులపాడు మండలం బోడవాడ గ్రామంలో కిశోరి వికాసం కార్యక్రమంలో భాగంగా బాలికల తల్లిదండ్రులతో బాల్య వివాహాలు చేయటం వల్ల కలిగే అనర్ధాలను వివరిస్తూ మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కిశోర బాలికలు మానసికంగా, శారీరకంగా పరిపూర్ణ మహిళగా ఎదిగితేనే అన్ని రకాలుగా ఆరోగ్యకరమైన భావితరాన్ని, మంచి సమాజాన్ని అందేయగలుగుతామన్నారు. తల్లిదండ్రులు పిల్లలతో స్నేహపూర్వకంగా మెలుగుతూ ఉన్నత విలువలను వారిలో పెంపొందించాల్సిన బాధ్యత ఉందని సూచించారు. బాల్య వివాహాలు చేయటం వల్ల వారిలో శారీరిక సమస్యలు అధికమవుతాయని, వారికి యుక్త వయసు వచ్చేవరకు వివాహాలు చేయకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. మండలంలోని జుజ్జూరు గ్రామంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ యార్లగడ్డ ప్రభావతి కిషోర్ వికాస్ కార్యక్రమంలో భాగంగా జుజ్జూర్లో అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లతో మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త సుజాత బాలికల తల్లిదండ్రులు పలు ఉద్యోగులు పాల్గొన్నారు.

వత్సవాయి : 18 సంవత్సరాల లోపు పిల్లలకు బాల్య వివాహాలు చేయటం నేరమని పెనుగంచిప్రోలు గ్రామ సర్పంచి వేల్పుల పద్మ కుమారి అన్నారు. చిల్లకల్లు ప్రాజెక్ట

వీరులపాడులో బాలికల మానవహారం

ఐసిడిఎస్, పరిధిలో పెనుగంచిప్రోలు గ్రామంలో, సుబ్బయ్య గూడెం గ్రామంలో, సూపర్వైజర్ కె.ఉషారాణి ఆధ్వర్యంలో పెనుగంచిప్రోలు పంచాయతీ కార్యాలయంలో బాల్యవివాహాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. కిశోర వికాసం కార్యక్రమంలో బాలికల తల్లిదండ్రులను పిలిపించి బాలికలను చదివించాలని, బాల్య వివాహాలు చేయటం వల్ల కలిగే అనర్ధాలు తల్లిదండ్రులకు వివరించారు. కిశో బాలికలకు యోగా సెషన్స్ నిర్వహించి వారు తీసుకోవలసిన జాగ్రత్తలను గురించిన వీడియోలను పిల్లలకు చూపించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఉషారాణి పెనుగంచిప్రోలు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి, విఒ కాకాని పద్మ అంగన్వాడీ కార్యకర్తలు, ఎంఎస్‌కెలు, ఎఎన్ఎం ఆశా వర్కర్లు, కిశోర బాలికలు, తల్లిదండ్రులు, అంగన్వాడీ హెల్పర్స్ పాల్గొన్నారు.

అధిక ఫీజుల దోపిడీని అడ్డుకోవాలి

ప్రజాశక్తి - నందిగామ : కార్పొరేట్ విద్యాసంస్థల అధిక ఫీజుల దోపిడి అరికట్టాలని డిమాండ్ చేస్తూ నందిగామ డివిజన్ వ్యాప్తంగా అనుమతులు లేకుండా నడుస్తున్న విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నందిగామ ఆర్‌డిఒ బాలకృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గోపి నాయక్ మాట్లాడుతూ నందిగామ డివిజన్ వ్యాప్తంగా అనుమతులు లేకుండా నడుస్తున్న విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యాసంవత్సరం ప్రారంభం కాకముందే తల్లిదండ్రులకు ఫీజులవాత విద్యార్థులకు పుస్తకాల మోత తప్పడం లేదన్నారు. కొన్ని యాజమాన్యాలు గత ఏడాది కన్నా ఇప్పటికీ ఫీజులు రెట్టింపు చేశాయన్నారు. పిల్లలనే కాక వారి తల్లిదండ్రులను కూడా ఆర్థిక స్థోమతలను అంచనా వేసుకొని సీట్లు ఇస్తున్నారన్నారు. ఈ దోపిడీని భరించలేక అడిగిన ఫీజులు కట్టలేక కొందరు

ఆర్‌డిఒకు వినతిపత్రం ఇస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

విద్యార్థుల తల్లిదండ్రులు పడుతున్న వేదన అంతా ఇంతా కాదన్నారు. అధిక ఫీజుల దోపిడీపై విద్యాశాఖ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు నరసింహ, అభిషేక్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలకు విద్యార్థి మిత్ర కిట్లు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఎపిలో ప్రభుత్వ స్కూళ్ల పునఃప్రారంభమయ్యే రోజునే ఈ నెల 12వ తేదీ నుంచే స్టూడెంట్లకు విద్యార్థి మిత్ర కిట్లు అందించాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. జూన్ 20 లోపు పంపిణీ పూర్తి కావాలని హెచ్‌ఎమ్‌లకు సూచించింది. ఈ నేపథ్యంలో అధికారులు ఇప్పటికే మండలాలకు వస్తువులను చేరవేశారు. యూనిఫామ్, బెల్ట్, నోట్ బుక్స్, పాఠ్య పుస్తకాలు, వర్క్ బుక్స్, బ్యాగ్, బూట్లు, సాక్సులు, డిక్షనరీ కిట్‌లో 9 రకాలు అందజేస్తున్నట్లు ఎంఇఒ 2 ఎం.వీరాస్వామి తెలిపారు. ఒక్కో కిట్ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.2,279 ఖర్చు చేస్తోందన్నారు. మండలంలో మొత్తం 4,834 కిట్లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. 34 పాఠశాలలకు పంపిణీ చేసినట్లు తెలిపారు. **జగ్గయ్యపేట :** పాఠశాలలు జూన్ 12 పున:ప్రారంభం నుంచే డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా మిత్ర కిట్లను విద్యార్థులకు అందించేందుకు సమగ్ర శిక్ష అభియాన్ ద్వారా జగ్గయ్యపేట మండలానికి చేరిన కిట్లును మండల విద్యాశాఖాధికారి ఎల్.చిట్టిబాబు మంగళవారం జగ్గయ్యపేట మండలంలోని 62 పాఠశాలలకు జగ్గయ్యపేట పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాల నుండి వాహనాలు ద్వారా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఇఒ చిట్టిబాబు మండలంలోని తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈనెల 12 నుండి పాఠశాల విద్యార్థులకు కిట్లు అందజేస్తామని తెలిపారు. మధ్యాహ్నం భోజనానికి సూపర్ ఫైన్ క్వాలిటీ బియ్యం కూడా పంపిణీ చేసామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పారేపల్లి నాగేశ్వరరావు, చిల్లకల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మణిమాల రమణ, ఉపాధ్యాయులు కృష్ణయ్య, సీఆర్పీలు పాల్గొన్నారు.

పాస్టర్ల సమావేశం

ప్రజాశక్తి - నందిగామ : వీరులుపాడు మండల పాస్టర్స్ ఫెలోషిప్ పొన్నవరం గ్రామంలో బాప్టిస్ట్ చర్చ సమావేశం పాస్టర్ రత్నం చర్చిలో నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ రాజేంద్ర మాట్లాడుతూ వినయ భయ భక్తుతో క్రీస్తు సేవ చేయాలని ఆయన బోధించారు. పాస్టర్ సామ్యూల్ మాట్లాడుతూ ఐక్యతను గురించి క్రీస్తు ప్రేమను గురించి క్రీస్తు సేవలను బహుగా ప్రకటించాలని ఆయన పిలుపునిచ్చారు. ముఖ్య సలహాదారులు పాస్టర్ కె.హిజ్కియా రాజు మాట్లాడుతూ ప్రతి పాస్టర్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండాలని కోరారు. దేశ రాష్ట్ర ప్రభుత్వాల కొరకు ప్రత్యేకంగా ప్రార్ధన చేశారు. మండల ఫెలోషిప్ ప్రెసిడెంట్

మంద స్వామిదాసు వైస్ ప్రెసిడెంట్ జయరాజు, సెక్రటరీ ఆశీర్వాదం, ట్రెజరర్ ఏసుదాసు సుబ్బారావు, కిషోర్, బిఎస్ పౌలు, సంసోను, పాస్టర్ సీయోను కుమార్, ఇమ్మానియేల్, తదితర సేవకులు పాలుపొంది ప్రార్థనలు చేశారు.

నందిగామ మున్సిపల్ కమిషనర్ బదిలీ

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ మున్సిపల్ కమిషనర్ ఇవి రమణబాబు ప్రకాశం జిల్లా గిద్దలూరు మున్సిపల్ కమిషనర్‌గా బదిలీ అయ్యారు. తిరువూరు మున్సిపల్ కమిషనర్ జి.లవ్‌రాజు నందిగామ మున్సిపల్ కమిషనర్‌గా వస్తున్నట్లు సమాచారం.

ఆర్థిక సాయం

ప్రజాశక్తి - వీరులపాడు : మండలంలో జుజ్జూరు గ్రామానికి చెందిన లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్న చెరుకుపల్లి శివ (40) ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. జుజ్జూరు లారీడ్రైవర్ అసోసియేషన్ జయహో రవాణా రథసారథి సంగం ఆధ్వర్యంలో మంగళవారం రూ.13,200లు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బండారుపల్లి మహేష్ ఉపాధ్యక్షులు కోల నరేష్ ప్రధాన కార్యదర్శి లంక మణికంఠ కార్యవర్గ సభ్యులు షేక్ బాజీ కొంచెం నరసింహారావు కోలా సాంబశివరావు, తదితరులు డ్రైవర్లు పాల్గొన్నారు. చెరుకుపల్లి శివకు భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు.

గర్భిణులకు పౌష్టికాహారం

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ ఏరియా ప్రభుత్వ వైద్యశాలలో ప్రతి నెల 9న గర్భిణులకు పమ్సా ప్రోగ్రాం నిర్వహించారు. గర్భిణులకు ఆహారం, పౌష్టికాహార పంపిణీ అందించే ఈ కార్యక్రమాన్ని వైద్యశాలలోని డాక్టర్లతో కలిసి చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు నిర్వహించారు. అంబారు పేట శ్రీ సద్గురు బోదానందస్వామి ఛారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో గర్భిణీ స్త్రీలకు భోజనం, పౌష్టికాహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ బోధనంద స్వామి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, యాత్రికులు, వైద్యశాల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ వేపూరి నాగేశ్వరరావు, సూపరింటెండెంట్ డాక్టర్ సత్యనారాయణ, సీనియర్ గైనకాలజిస్ట్‌లు డాక్టర్ సీతారావమ్మ, డాక్టర్. మాధవిలత, ఇతర వైద్య అధికారులు, హెడ్ నర్సులు, సిబ్బంది, గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారం

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : భవానీపురం హెచ్‌బి కాలనీలోనీ 350, 450 ఎస్.ఎఫ్.టి బ్లాకుల వద్ద గత 15 రోజులుగా తలెత్తిన తాగునీటి సమస్య మంగళవారం పరిష్కారమైంది. కాలనీలోని తాగునీటి సంప్ వద్ద విద్యుత్ మోటార్‌లో తలెత్తిన సమస్యల వల్ల ప్రెజర్ అందక ప్రధాన పైపులకు నీటి ప్రవాహం తగ్గటంతో ఇబ్బందులు ఎదురయ్యాయి. ఈ క్రమంలో ఎంఎల్ఎ కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ గత రెండు రోజులుగా ప్రత్యేక దృష్టి సారించి సంప్‌ను మరమ్మతులు చేయించారు. మంగళవారం ప్రత్తిపాటి శ్రీధర్, మాజీ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య, కూటమి నేతలతో కలిసి నూతన మోటార్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సుజనా మిత్ర కోఆర్డినేటర్ ఫణీంద్ర, కూటమి నేతలు సీత చంద్రశేఖర్, పచ్చవ మల్లికార్జున, బ్రహ్మారెడ్డి, టిఎన్ఎస్ఎఫ్ భాను పాల్గొన్నారు.

వైద్యుడు లేక ఆరోగ్య కేంద్రం వెలవెల

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: ఆయుష్మాన్ భారత్ స్కీములో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన అనేక పథకాలు ఆచరణలో లక్ష్యాలను సాధించలేకపోతున్నాయి. మచిలీపట్నం 37వ డివిజన్ వర్రెగూడెంలో ప్రారంభించిన ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు కొదవలేదు కానీ, వైద్యుడు మాత్రం కరువయ్యాడు. అటు రాజుపేట ఇటు ఒర్రెగూడెం ప్రజలకు అందుబాటులో ఉన్న ఆరోగ్య కేంద్రం డాక్టర్ లేకుండానే రోజుకి 50 నుంచి 70 మంది దాకా అవుట్ పేషెంట్లను చూసి మందులిచ్చి పంపే పరిస్థితి నెలకొంది. వైద్యరంగంలో డాక్టర్ లేకుండా, చూడకుండా కిందిస్థాయి ఏఎన్ఎం సిబ్బంది స్టాఫ్ నర్సులు ఫార్మసిస్టులు నిర్విరామంగా దిగ్విజయంగా ఆరోగ్య కేంద్రాన్ని నడిపిస్తున్న పరిస్థితి మచిలీపట్నం వర్రెగూడెంలో నెలకొంది. సాధారణంగా డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు విక్రయించొద్దని సిఫార్సు చేయొద్దని నిబంధనలు ఉన్నట్లు ప్రభుత్వ వైద్యాధికారులు అప్పుడప్పుడు ప్రజలను చైతన్య పరుస్తూ ఉంటారు. మరి

ఇక్కడ రోజు పదుల సంఖ్యలో రోగులకు డాక్టర్ పరిశీలించకుండానే కిందిస్థాయి సిబ్బంది మందులు ఇచ్చి పంపిస్తున్నారు. వైద్యాధికారి గది కుర్చీ ఎప్పుడు ఖాళీగానే దర్శనమిస్తూ ఉంటాయి. ఇక్కడ పని చేసే డాక్టర్ చాలా కాలం నుంచి సెలవులో ఉన్నట్లు రోగులే చెబుతున్నారు. డాక్టర్ లేకుండా జరుగుతున్న వైద్యం పై ప్రజాశక్తి సిబ్బందితో మాట్లాడగా ఇక్కడికి ఎప్పుడు రెగ్యులర్గా వచ్చే పేషెంట్లే వస్తారని వాళ్లు గతంలో ఒకసారి డాక్టరు కి చూపించుకుని రాయించుకున్న మందుల్ని వారికి మేము తిరిగి ఇస్తూ ఉంటామని చెప్పడం గమనార్హం. ఇప్పటివరకు ఎటువంటి అనర్థం జరగలేదు కాబట్టి ఎవరికి ఇబ్బంది లేదు. ఒకవేళ రోగి ఆరోగ్య పరిస్థితి పై సమగ్ర అవగాహన లేక ఏదో వచ్చారు కదా మనం ఏదో ఒక మందులు ఇచ్చి పంపిద్దామని స్టాఫ్ నర్సులు చేసిన వైద్యం వికటించి సమస్యాత్మకంగా మారితే వర్రెగూడెం కాస్త వర్రీగూడెం అయిపోతుందని అక్కడ ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. ఆరోగ్య కేంద్రానికి చుట్టుపక్కల ఉన్న సామాన్య నిరుపేద అట్టడుగు వర్గాల ప్రజలు వైద్యం కోసం ఎక్కువ మంది వస్తూ ఉంటారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖకు ప్రధాన అధికారికి కూత వేటు దూరంలో ఉన్న ఈ ఆరోగ్య కేంద్రంలో పనిచేసే వైద్యాధికారి సెలవుల్లో ఉన్నప్పటికీ వైద్య సేవలు నిరంతరాయంగా జరుగుతున్న పరిస్థితులపై దృష్టి పెట్టి ఎవరికి ఏ అనర్థం జరగకముందే రెగ్యులర్ వైద్యులను నియమించాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

ఎంట్రన్స్ టెస్ట్‌లో నాగశివానీ ప్రతిభ

ప్రజాశక్తి-కోడూరు

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయం, ఫార్మసీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్‌లో కోడూరు మండలం లక్ష్య స్కూలుకు చెందిన నాగ శివాని స్టేట్ 360వ ర్యాంకు సాధించిందని లక్ష్య స్కూల్ ప్రిన్సిపల్ విస్సంశెట్టి శివ నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా నాగశివానీని స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు అభినందించారు.

రావూరికి నివాళి

ప్రజాశక్తి-పామర్రు

సీనియర్ రాజకీయ నాయకుడు, వ్యాపారి రావూరి నాంచారయ్య (నాని) అనారోగ్యంతో మరణించగా ఆయన పార్థివదేహానికి కృష్ణాజిల్లా ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ వల్లూరు పల్లి గణేష్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయనతో పాటు పంచాయతీ సభ్యుడు మంతెన రామాంజనేయులు, జిల్లా టిడిపి సహాయ కార్యదర్శి చాట్ల పెద్ద రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వస్వామి బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి-గుడివాడ

స్థానిక జగన్నాధపురంలో వేంచేసియున్న శ్రీ భూనీలా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవ మహోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. వేడుకల్లో భాగంగా నిర్వహించిన స్వామివారి కల్యాణ మహోత్సవాల్లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడులవాడగా ప్రసిద్ధిగాంచిన గుడివాడలో దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ఈవో కందుల గోపాలరావు, నాయకులు చేకూరు జగన్మోహన్రావు, లింగం చిట్టిబాబు, పెన్నేరు విశ్వనాధ్, నిమ్మగడ్డ వెంకటకృష్ణారావు, పట్టపు చిన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే రాము

రైతులు అనుకూల విత్తనాలను ఎంచుకోవాలి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: రాబోయే సార్వా పంటకు అనుకూల వరి రకాల విత్తనాలను రైతులు ఎంచుకోవాలని శాస్త్రవేత్త డాక్టర్ నవీన్ సూచించారు. ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం ఘంటసాల వారు మరియు వ్యవసాయ శాఖ, కేంద్ర వ్యవసాయ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక లయన్స్ క్లబ్ ప్రాంగణంలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ అనే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త డా బి. నవీన్, వ్యవసాయ అధికారి సునీల్ మాట్లాడుతూ రైతులకు వివిధ పంటలలో సార్వా సాగుకు కావలసిన తగు సూచనలు, నూతన సాంకేతికత పరిజ్ఞానం, ఇతర సంబంధిత విషయాలపై అవగాహన కలిగించారు. శాస్త్రవేత్త డా అనిత రైతులకు ఆయిల్ పామ్ ప్రాముఖ్యత, పద్ధతులు, కలుపు యజమన్యం గురించి వివరించారు. శాస్త్రవేత్త డా నవీన్

నూతన వంగడాలు, వ్యవసాయ నూతన సాంకేతికతపై చర్చ గోష్టి నిర్వహించి రైతులకున్న సందేహాల మేరకు శాస్త్రవేత్తలు పూర్తిస్థాయిలో నివృత్తి చేశారు.

మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి-గుడివాడ : భారత్ వికాస్ పరిషత్ గుడివాడ శాఖ ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం

నిర్వహించారు. మంగళవారం స్థానిక నెహ్రూచౌక్ సమీపంలో మన సంస్థ సభ్యులు షా ఆధిష్‌కుమార్ జైన్ మనవరాలు హారికజైన్ పుట్టిన రోజు సందర్భంగా ఆదిష్ కుమార్ జైన్ వితరణతో భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు వెయ్యి మంది పాదచారులకు మజ్జిగను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారత్ వికాస్ పరిషత్ అధ్యక్షురాలు తిరుమలశెట్టి హారిక, కార్యదర్శి ఆదిరాజు వెంకటేశ్వరరావు, ఆదిల్‌కుమార్ కుటుంబ సభ్యులు, బొగ్గరపు తిరుపతయ్య, జ్ఞానచంద్ జైన్, గజవల్లి బాలకష్ణ, గంటా చైతన్య, రాధాకష్ణ, పంతగాని సురేష్, వంశీకిరణ్, సామి రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

బైక్ చోరీల నిందితుడు అరెస్ట్

ప్రజాశక్తి-ఉంగుటూరు: ఆత్కూరు పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు బైకుల దొంగతనానికి పాల్పడిన గుబ్బల భాస్కర్ అనే నిందితుడిని ఏఎస్ఐ ఆంజనేయులు ను పెదవుటపల్లిలో అదుపులో తీసుకొని అరెస్టు చేసి గన్నవరం కోర్టు నందు హాజరుపరచగా, మెజిస్ట్రేట్ గాయిత్రి రిమాండ్ విధించారు. పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం కు చెందిన గుబ్బల భాస్కర్ అను వ్యక్తి హైదరాబాదులో ఒక లాయర్ వద్ద గుమస్తాగా పనిచేస్తూ, నేరస్తులతో పరిచయం పెంచుకుని ఈజీ మనీకి అలవాటు పడి నేరాల బాట పట్టాడు. ఇప్పటికే ఇతనిపై సుమారు 25 పైగా దొంగతనం కేసులు నమోదు అవ్వగా ప్రస్తుతం బెయిల్ పై బయట ఉన్నాడు. ఆన్లైన్ బెట్టింగ్ కూడా అలవాటు ఉండడంతో హనుమాన్ జంక్షన్ కు చెందిన పలువురు బెట్టింగ్ రాయుళ్లు తో పరిచయం పెంచుకున్నాడు. ఆ రకంగా వారిని కలవడానికి వచ్చి ఆత్కూరు పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు బైక్ దొంగతనాలకు పాల్పడ్డాడు. దానిపై కేసు నమోదు చేసిన ఏఎస్ఐ ఆంజనేయులు గారు నిందితుడు గూర్చి ఆరా తీయగా, ఇప్పటికే పలు కేసుల్లో ఉన్న గుబ్బల భాస్కర్ అను పాత నేరస్తుడి పై సమాచారం ఉండడంతో, ఈ మధ్యను అతన్ని

అదుపులో తీసుకొని విచారించగా మూడు మోటార్ సైకిళ్ళు దొంగతనం చేశానని ఒప్పుకొని మూడు మోటర్ సైకిల్ సీట్ చేయడమైనది. రెండు ఆత్కూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోనివి కాగా మరొకటి పశ్చిమగోదావరి జిల్లా పెనుమంట్ర పోలీస్ స్టేషన్కు సంబంధించిన కేసులోని బైక్. నిందితుడిని అదుపులోకి తీసుకోవడంలో చాక్చక్యంగా వ్యవహరించిన ఆత్కూరు పోలీస్ స్టేషన్ సిబ్బందిని గన్నవరం డిఎస్పి చలసాని శ్రీనివాసరావు ప్రత్యేకంగా అభినందించారు.

సమావేశంలో మాట్లాడుతున్న మురళి

కూరగాయల పంటలపై అవగాహన

ప్రజాశక్తి-గుడివాడ: కృషి విజ్ఞాన కేంద్రం ఘంటశాల ఆధ్వర్యంలో మంగళవారం గుడివాడ రూరల్ మండలం బొమ్ములూరు గ్రామంలో వికసిత్ కషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేవికే ఉద్యాన వన శాస్త్రవేత్త డా॥ వి.మంజువాణి, టిడిపి రూరల్ అధ్యక్షుడు వాసే మురళీలు మాట్లాడుతూ ఉద్యాన పంటలైన కూరగాయ పంటలలో అధిక దిగుబడినిచ్చు రకాలు, పంటల యాజమాన్య సస్య రక్షణ రైతులకు కషి విజ్ఞాన కేంద్రం ద్వారా లభిస్తాయన్నారు. మట్టి నమునా పరీక్షలు, విత్తన లభ్యత, నేల ఆరోగ్యానికి అనుసరించి పోషక యాజమాన్యం కొత్త వంగడాలు, వ్యవసాయంలో యాంత్రికరణ తదితర వాటి వల్ల వచ్చే లాభాలను వివరించారు. ఈ కార్యక్రమంలో డా॥ కళ్యాణ్‌బాబు, డా॥ రమేష్, వ్యవసాయాధికారిణి బి అనంతలక్ష్మి, డా॥ వి.మంజు వాణి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ సుబ్బారావు, జనసేన రూరల్ మండలం అధ్యక్షుడు గజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

మోడల్ ప్రశ్నాపత్రాలు అందజేత

ప్రజాశక్తి-ఉయ్యూరు: పోటీ పరీక్షలకు ఉపయోగపడే మోడల్ ప్రశ్నాపత్రాలను స్థానిక శాఖా గ్రంథాలయ రిఫరెన్స్ విభాగానికి విద్యార్థి వికాస వాహిని సంస్థ మంగళవారం అందజేసింది. పోటీ పరీక్షల్లో ఉండే కామన్ సబ్జెక్టులు అందులో అంకగణితం ప్రాముఖ్యతను విద్యార్థి వికాసవాహిని సంచాలకులు శ్రావణి వివరించారు. పోటీ పరీక్షలకు వెళ్లే అభ్యర్థులు వారి సౌకర్యాన్ని బట్టి మోడల్ ప్రశ్నాపత్రాలను చదువుకోవచ్చని గ్రంథాలయ అధికారి బి.రమణి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సహాయకురాలు స్రవంతి, పోటీ పరీక్షల అభ్యర్థులు పాల్గొన్నారు.

సబ్సిడీ వరి విత్తనాలు పంపిణీ

ప్రజాశక్తి-ఘంటసాల: ఘంటసాల మండల పరిధిలోని పాపవినాశనం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద వ్యవసాయ శాఖ సబ్సిడీపై అందించిన వరి విత్తనాలను మంగళవారం అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్రై తులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక రైతులు సంతోషంగా ఉన్నారని తెలిపారు. ధాన్యం అమ్మిన 48 గంటల్లోపు ప్రభుత్వం నగదు జమ చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుంపటి అనిత, ఘంటసాల మండల టిడిపి అధ్యక్షులు తుమ్మల చౌదరి బాబు, శ్రీకాకుళం ఎంపీటీసీ సభ్యులు తాటికొండ వెంకటేశ్వరరావు (చిన్న), నీటి సంఘాల అధ్యక్షులు బోయిన నాగేంద్ర, తహసీల్దార్ విజయ ప్రసాద్, ఏడిఏ శ్యామల, ఏవో మురళీకష్ణ, పంచాయతీ కార్యదర్శి అన్వర్ షరీఫ్, సచివాలయ ఉద్యోగులు, రైతులు పాల్గొన్నారు.

బాలకృష్ణ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-అవనిగడ్డ: సినీ నటుడు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు అవనిగడ్డ టిడిపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, నాగాయలంక మండల అధ్యక్షులు మెండు లక్ష్మణరావు, నాయకులు కర్ర సుధాకర్, బండే రాఘవ తదితరులు పాల్గొన్నారు.

తవ్వుకో... దోచుకో...

కాసుల వర్షం కురిపిస్తున్న మట్టి - తమ్ముళ్ల మధ్య సిగపట్లు

మైలవరం ఎర్ర చెరువులో మట్టిని తరలిస్తున్న ట్రాక్టర్లు

ప్రజాశక్తి - మైలవరం : ఎలాంటి అనుమతులు లేకుండా యదేచ్ఛగా మట్టిని దోచుకుంటున్నారు. కొందరికి చెరువు మట్టి కాసుల వర్షం కురిపిస్తుంది. మైలవరం నియోజకవర్గం మైలవరంతో పాటు, రెడ్డిగూడెం, జి.కొండూరు మండలాల్లో మట్టిని పట్టపగలే ఎలాంటి అనుమతులు లేకుండా యథేచ్ఛగా ఇటుక బట్టీలకు, వెంచర్లకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. తూముల కన్నా లోతుగా ఉన్న చెరువును ఇంకా తవ్వి గుల్ల చేస్తున్నారు. రోజుకు వందలాది ట్రాక్టర్లు మట్టిని తరలించి లక్షలాది రూపాయలు పోగేసుకుంటున్నారు. మూడు రోజులుగా మట్టి తవ్వకాలు నియోజకవర్గంలో జోరుగా సాగుతున్నాయి.

ఎర్ర చెరువు నుంచి...

మైలవరం, పొందుగుల గ్రామాల మధ్య ఉన్న ఎర్ర చెరువు నుంచి మట్టిని యథేచ్ఛగా తరలిస్తున్నారు. దూరాన్ని బట్టి రూ.1000 ల నుంచి రూ.1500 వరకు వసూలు చేస్తున్నారు. మూడు పొక్లైన్లు 30 ట్రాక్టర్లతో యథేచ్ఛగా పట్టపగలే మట్టిని తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. పటిష్టంగా ఉన్న చెరువు కట్టను తవ్వి రహదారిగా ఏర్పాటు చేసుకున్నారు. గత ఏడాది వచ్చిన వరదలకు ఎర్ర చెరువు కట్ట తెగి మైలవరం ముంపునకు కారణమైంది. పటిష్టంగా ఉన్న కట్టను ట్రాక్టర్లు పోయేందుకు దారిగా చేయటంతో మట్టి తోలకాల తర్వాత ట్రాక్టర్ల వెళ్లే దారిని మరమ్మతులు చేయకుండా ఉండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

అడ్డదిడ్డంగా తోలకాలు

అనుమతులు లేకుండా చెరువును ఎక్కడపడితే అక్కడ అడ్డదిడ్డంగా తవ్వడంతో పెద్దపెద్ద గోతులు పడుతున్నాయి. వర్షాకాలంలో వచ్చిన వరదలకు చెరువు కు నీళ్లు రావడంతో, నీటి కోసం వెళ్లిన పశువులకు గోతులు కనిపించక మత్యువాత పడుతున్నాయని రైతులు వాపోతున్నారు. తూము కంటే చెరువు లోతు ఎక్కువగా ఉండటంతో తూముకు నీళ్లు అందక సకాలంలో పంట పొలాలకు నీరు పెట్టకపోవడంతో చేతి కొచ్చిన సమయానికి పంట దెబ్బ తింటుందని రైతులు వాపోతున్నారు.

ఎర్ర చెరువు కట్ట వెళ్లే దారిలో మట్టి ట్రాక్టర్ బోల్తా

ఎర్ర చెరువు కట్టను తవ్వి రహదారిగా ఏర్పాటు చేసిన దారి

మితిమీరిన వేగంతో ట్రాక్టర్ బోల్తా

ఎలాంటి అనుమతులు లేకపోవడంతో ఎప్పుడు ఎవరో వచ్చి ట్రాక్టర్లను ఆపుతారో అనే ఉద్దేశంతో మితిమీరిన వేగంతో ట్రాక్టర్లను తోలుతున్నారు. మైలవరం రామకృష్ణ కాలనీలోని పలు రహదారులపై మట్టి ట్రాక్టర్లు పరుగులు పెడుతుంటే స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. మైనర్లు సైతం ట్రాక్టర్లను తోలటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మైలవరం నుండి ఎర్ర చెరువుకు వెళ్లే మట్టి రోడ్డులో మంగళవారం మట్టి ట్రాక్టర్ మితిమీరిన వేగంతో వెళ్లడంతో బోల్తా పడింది.

తమ్ముళ్ల మధ్య సిగపట్లు

మైలవరం, పొందుగుల మధ్య ఉన్న ఎర్ర చెరువు మట్టి తోలకాలకు సంబంధించి మైలవరం, పొందుగల, అనంతవరం గ్రామానికి చెందిన అధికార పార్టీ నాయకులు కొట్లాడుకుంటున్నట్టు సమాచారం. ఎర్రచెరువు మట్టిని తోలటానికి తమకు పర్మిషన్లు ఉన్నాయంటే తమకు పర్మిషన్లు ఉన్నాయంటూ అధికార పార్టీ నేతలు ఎవరికి వారే పొక్లైన్లు పెట్టి ట్రాక్టర్లతో మట్టిని తరలిస్తున్నట్లు సమాచారం. మట్టి తరలింపు విషయమై పలువురు నాయకులు పోట్లాడుకుంటున్నట్లు ఆ పార్టీ నేతలే బహిరంగంగా చెబుతున్నారు. మట్టి తరలింపులో నాయకుల మధ్య రగిలిన చిచ్చు ఎటు దారి తీస్తుందోనని పలువురు నేతలు వాపోతున్నారు. ఎర్ర చెరువులోని మట్టిని తరలించే విషయమై ఇరిగేషన్ ఏఈ రాజశేఖరును వివరణ కోరగా ఎలాంటి అనుమతులు లేవని, తమ దృష్టికి వస్తే మట్టితోలకాలను నిలుపుదల చేస్తామని తెలిపారు.

యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు

యోగ సాధనతో ఒత్తిడి దూరం

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : నిత్యం క్రమం తప్పకుండా యోగా సాధన చేయడం ద్వారా ఒత్తిడి దూరమై చదువు మీద శ్రద్ధ పెట్టొచ్చని కెబిఎన్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.కృష్ణవేణి అన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా మంగళవారం కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో యోగా శిక్షణా తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా కృష్ణవేణి మాట్లాడుతూ అనేక ఒత్తిళ్ల మధ్య విద్యార్థులు విద్య మీద శ్రద్ధ కేంద్రీకరించలేకపోతున్నారని, నిత్యం యోగా సాధన చేయడం ద్వారా ఒత్తిడి, అలసట నుంచి విశ్రాంతి పొందవచ్చని అన్నారు. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ యోగ సాధన ద్వారా మానసిక చైతన్యంతో పాటు శారీరక చైతన్యం కూడా పెరుగుతుందన్నారు. ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగాధిపతి డి.హేమచంద్రరావు, యోగా శిక్షకులు గౌరీనాథ్ విద్యార్థుల చేత యోగా సాధన చేయించారు. ఎన్ఎస్ఎస్ విభాగం కన్వీనర్ డాక్టర్ కె.రామకృష్ణ, వైస్.ప్రిన్సిపల్ పి.ఎల్ రమేష్, డాక్టర్ వెంకటేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డి.పవన్ కుమార్, ఎం.శాంతి బాబు, పి గౌతమీ దేవి, ఎం. సాంబశివరావు కార్యక్రమంలో పాల్గొన్నారు.

నేటి నుంచి చిట్టి నగర్ శ్రీనివాసుని బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : చిట్టినగర్ సెంటర్‌లో కొలువై ఉన్న పద్మావతి గోదాదేవి సమేత గరుడాచల స్థిత వేంకటేశ్వర స్వామి దేవస్థాన చతుర్దశ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 11 నుంచి 15వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఉత్సవాల ఆహ్వాన కమిటీ తెలిపింది. మంగళవారం దేవస్థాన ప్రాంగణంలోని కళ్యాణ మండపంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బ్రహ్మోత్సవాల ఆహ్వాన కమిటీ కార్యదర్శి మరుపిళ్ళ హనుమంతరావు, కోశాధికారి పిళ్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ తిరుమల మాదిరిగా చిట్టినగర్‌లో వార్షిక బ్రహ్మోత్స వాలు నిర్వహించటం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈ ఉత్సవాల్లో భాగంగా తొలి రోజున కృష్ణానది జలాలతో సహస్ర కలశ యాత్ర అనంతరం ఉత్సవ మూర్తులకు కలశాభిషేకం, స్వామి పెండ్లి కుమారుడిని చేయనున్నట్లు తెలిపారు. 12న విశ్వక్సేన పూజతో ప్రారంభమై పలు కార్యక్రమాలతో 15న చక్రస్నానం, పూర్ణాహుతితో వార్షిక బ్రహ్మోత్సవాలు ముగియనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు వినుకొండ రత్నమాచార్యులు మీడియాతో మాట్లాడారు. టిటిడి వేద విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ మురికిపూడి మణిదీప్ కుమార్, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసుల గోపాల్ ఆధ్వర్యంలో ఈ వార్షిక బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. విలేకరుల సమావేశంలో శ్రీవారి వార్షికోత్సవ ఆహ్వాన పత్రిక ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మోత్సవాల ఆహ్వాన కమిటీ సహాయ కార్యదర్శి పొట్నూరి దుర్గాప్రసాద్, కార్యవర్గ సభ్యులు కామందుల నరసింహారావు, తమ్మిన సూర్యకుమారి పాల్గొన్నారు.

ఆహ్వాన పత్రిక ఆవిష్కరిస్తున్న కమిటీ సభ్యులు

అండర్ - 15 బాలికల క్రికెట్ టోర్నీ విజేతలు కృష్ణా, ప్రకాశం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఎసిఎ సెంటర్ జోన్ అండర్ -15 బాలికల అంతర్ జిల్లాల క్రికెట్ టోర్నమెంట్‌లో కృష్ణా, ప్రకాశం జట్లు విజయం సాధించాయి. ఎసిఎ ఇంటర్నేషనల్ స్టేడియంలో మంగళవారం మ్యాచ్‌లు జరిగాయి. వెస్ట్ గోదావరి - కృష్ణా జిల్లా జట్ల మధ్య 25 ఓవర్లకు జరిగిన మ్యాచ్లో కృష్ణా జిల్లా జట్టు ఐదు వికెట్ల ఆధిక్యంతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన వెస్ట్ గోదావరి జట్టు తొలుత బ్యాటింగ్ చేసి 25 ఓవర్‌లలో ఆరు వికెట్ల నష్టానికి 104 పరుగులు చేసింది. జట్టులోని ఓపెనింగ్ బ్యాట్స్ విమెన్ రిషికా కృష్ణన్ 74 పరుగులు చేసింది. కృష్ణా జట్టు బౌలర్ బి. కార్తికా 27 పరుగులు ఇచ్చి మూడు వికెట్లు తీశారు. అనంతరం 105 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్‌కి దిగిన కృష్ణా జట్టు 23.1 ఓవర్లలో 108 పరుగులు చేసి విజయం సాధించింది. కృష్ణా జట్టు బ్యాట్స్ విమెన్ డి.షాలిని 54 పరుగులు, జస్విత సాయి 14, పరుగులు చేశారు. దీనితో కృష్ణా జట్టుకు నాలుగు పాయింట్లు ప్రకటించారు.

9 వికెట్లతో ప్రకాశం విజయం

గుంటూరు -ప్రకాశం జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో ప్రకాశం జట్టు తొమ్మిది వికెట్ల ఆధిక్యంతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన గుంటూరు జట్టు తొలుత బ్యాటింగ్ చేసి 25 ఓవర్లలో ఏడు వికెట్లు కోల్పోయి 120 పరుగులు చేసింది. జట్టులోని బ్యాట్స్ విమెన్ పి.విహారిక 36, జి.వర్ష 34, పరుగులు చేయగా ప్రకాశం బౌలర్ సయ్యద్ షరియా 15 పరుగులు ఇచ్చి నాలుగు వికెట్లు తీసుకుంది. అనంతరం ప్రకాశం జట్టు విజయానికి అవసరమైన 121 పరుగులు చేసి ఘన విజయం సాధించింది. ప్రకాశం జట్టుకు నాలుగు పాయింట్లు గెలిచారు.

షరియా

సాయి

తహశీల్దార్ కార్యాలయం ముట్టడి

నష్టపరిహారం చెల్లించాలని రహదారి విస్తరణ బాధితుల డిమాండ్

ప్రజాశక్తి - మైలవరం : 'రెండుసార్లు ప్రభుత్వాలు మారాయి. మా బాధలు ఎవరికి చెప్పుకోవాలి. అధికారుల చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగాము టెక్నికల్ ఇషఉ్య అని మూడు సంవత్సరాల నుంచి చెబుతున్నారు మా గోడు ఎవరు వింటారు' అని అబ్దుల్ గని సాహెబ్ అంటున్నాడు. 'ఏదో చిన్న వ్యాపారం చేసుకుని ఇద్దరు ఆడపిల్లలను చదివించుకుంటున్నాను. పదేళ్ల క్రితం నివాసం కోల్పోయాను. నష్టపరిహారం ఇస్తామన్నారు. 10 ఏళ్ళు అవుతుంది. వ్యాపారం లేదు. పైసా సంపాదన లేదు. ఇద్దరు ఆడపిల్లలు వారికి ఎలా పెళ్లి చేయాలి అంటూ జ్యోతి ఆవేదన వ్యక్తం చేసింది. ఇల్లు పోయి చాలా ఏళ్లయింది. ఇల్లు పోవటంతో జీవనాధారం పోయింది. ఊరు వెళ్లిపోవాల్సిన పరిస్థితి వస్తుంది. ఆదుకొండయ్య' అంటూ కన్నీటి పర్యంతమైంది చంద్రాల కోటేశ్వరమ్మ. ఇలా ఒకరు ఇద్దరు కాదు 50 మందికి పైగానే తమ గోడును వెళ్ళబోసుకున్నారు. పదేళ్ల క్రితం రహదారి విస్తరణలో నివాసాలు కోల్పోయిన ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం చంద్రాల గ్రామస్తుల ఆవేదన ఇది. పదేళ్లు గడుస్తున్నా నష్టపరిహారం రాకపోవడంతో మంగళవారం సిపిఎం నాయకులతో కలిసి మైలవరం తహశీల్దార్ కార్యాలయ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించారు. 2016 -17లో మైలవరం నుండి నూజివీడు వరకు రహదారి విస్తరణలో భాగంగా చంద్రాల గ్రామానికి చెందిన 100 మంది పైగానే నివాస గృహాలను కోల్పోయారు. అప్పటి అధికారులు మూడింతలు నష్టపరిహారం ఇస్తానన్నారు. నేటికీ ఏడేళ్ల దాటినా నష్టపరిహారం రాలేదు. దీంతో సిపిఎం నాయకులతో కలిసి ఆందోళన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. రెండు గంటల పాటు ఈ కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పివి.ఆంజనేయులు, సిపిఎం మండల కార్యదర్శి సిహెచ్.సుధాకర్ మాట్లాడుతూ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే బాధితులకు నేటికీ నష్టపరిహారం అందలేదని, నాడు మంత్రిగా ఉన్న ఉమామహేశ్వరి గానీ, రెండుసార్లు గెలిచిన ఎంఎల్ఎ కృష్ణప్రసాద్ గానీ నష్టపరిహారం ఇప్పించడంలో విఫలమయ్యారని విమర్శించారు. ప్రజల సమస్యలు తీర్చలేని ప్రజాప్రతినిధులు ఎందుకని ప్రశ్నించారు. ఇకనైనా అధికారులు స్పందించి బాధితులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అధికారులు వచ్చి సమాధానం చెప్పే వరకు తహశీల్దార్ కార్యాలయం వద్ద ఉంటామని అధికారులు స్పందించాలని విజ్ఞప్తి చేశారు. ఎట్టకేలకు డిప్యూటీ తహశీల్దార్, ఆర్అండ్‌బి అధికారులు 15 రోజుల్లో డబ్బులు బాధితులకు జమ అయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ముట్టడి కార్యక్రమాన్ని విరమించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు వజ్రాల వెంకటరెడ్డి, చంద్రాల గ్రామ బాధ్యతలు శివప్రసాద్, అనిల్ పాల్గొన్నారు.

తహశీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించిన సిపిఎం నేతలు, రహదారి, విస్తరణ బాధితులు

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.